## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బహుమాన సవాలు:

పవిత్ర ఖుర్‌ఆన్, అహదీస్ మరియు గత పుస్తకాల భవిష్యవాణుల ప్రకారం అల్లాహ్ తాలా సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ను గాఢాంధకారము, అవిశ్వాసము, అధర్మము రాజ్యమేలుచున్న 14వ శతాబ్దపు ప్రారంభపు కాలంలో ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్‌గా అవతరింప జేశాడు. ఆపై వారి అవతరణ ఉద్దేశ్యమును గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తిని ఈ విధముగా తెలిపినాడు.

లి యుజ్‌హిరహు అలద్దీని కుల్లిహీ (సఫ్:10) అనగా ప్రపంచపు ధర్మాలన్నింటిపై ఇస్లాంకు విజయము చేకూర్చడం. ఆౕ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారి లక్ష్య సాధనను గూర్చి ఈ క్రింది పదాలలో తెలిపారు:

లౌ కానల్ ఈమాన్ ఇందస్సురయ్య లనాలహూ రిజాలున్ మిన్ హాఉలాహీ (బుఖారి కితాబుత్తఫ్సీర్ జుమఅ అధ్యాయము)

అనగా ఒకవేళ విశ్వాసం భూమండలంపై నుండి కనుమరుగై కృత్తికా నక్షత్రమునకు చేరుకున్నను వీరిలో నుండి కొంత మంది దానిని తిరిగి భూమిపై స్థిరపర్చెదరు. మరొక కథనములో రజులున్ అనే పదాన్ని ఉచ్చ రించినట్లు గలదు. అనగా ఒక అసాధారణమైన వ్యక్తి. అనగా మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్ దానిని భూమండలంపై స్థిరపర్చును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి:

" నేను అవతరించినట్టి కాలంలో ఇస్లామీయ సిద్ధాంతాలన్ని విభేదాలతో నిండియున్నవి. ఏ సిద్ధాంతం కూడ విభేదరహితముగా లేదు. ... కావున నా సత్యతకు మరొక నిదర్శనాన్ని చూపించవలసిన అవసరం నాకు లేకుండెను. ఎందుకనగా ఆవశ్యకతయే ఒక గొప్ప నిదర్శనం. "

(జరూరతుల్ ఇమామ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 13, పుట 495)

మరల వారిట్లనిరి: " అల్లాహ్ తాలా ఈ కాలాన్ని అంధకారముగా పొంది, ప్రపంచాన్ని నిర్లక్ష్యం, అవిశ్వాసం, అన్యారాధనలలో మునిగి పోవడం ను చూసి, విశ్వాసం, సత్యత, ధార్మికత, న్యాయము కనుమరుగు కావడంను చూడలేక నన్ను అవతరింపజేశాడు. ఫలితముగా మరల వాటితో పాటు విజ్ఞానం, ఆచరణ, సుగుణాలు, విశ్వాసాన్ని, నిజాయితిని స్థిరపర్చదలిచాడు. (ఆయినా కమాలాతే ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 5, పుట 251)

మరల వారిట్లనిరి: " నేను ఈ భూమండలంపై ఉన్నటువంటి ప్రజలందరి కోసం అనగా వారు ఆసియాలో ఉన్నవారి, అదే విధముగా ఐరోపాలో ఉన్నవారి, అదే విధముగా అమెరికాలో ఉన్నవారి కొరకు అవత రించబడ్డాను. " (తర్యాఖుల్ ఖులూబ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 15, పుట 515)

మరల వారిట్లనిరి: " ఒకవేళ మీరు నిజాయితి పరులైనచో కృతజ్ఞతలు తెలుపుకొనుము. కృతజ్ఞతతో కూడిన సజ్దాలు చేయుము, ఏ కాలము కొరకు ఎదురు చూస్తూ మీ తాత ముత్తాలు ఈ లోకం నుండి వెళ్ళిపోయారో, ఏ కాలపు ప్రేమలో అనేక ఆత్మలు ఈ లోకం నుండి వెళ్ళిపోయినవో ఆ కాలాన్ని మీరు పొందారు. ఇప్పుడు ఈ కాలానికి విలువనివ్వడం, ఇవ్వకపోవడం, ఈ కాలం నుండి ప్రయోజనం పొందడం, పొందకపోవడం మీ చేతులలోనే గలదు. ఈ విషయాన్ని నేను పదే పదే గుర్తు చేయుదును. ఈ విషయాన్ని తెలియజేయుటకు నేను అలసిపోను. సమయస్ఫూర్తిగా ప్రాణకోటి సంస్కరణ కోసం అవతరింపబడిన వాడినే నేను. ఫలితముగా ధర్మమును మరల హృదయాలలో స్థిరపరుచుదును. " (ఫతహ్ ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 3, పుట 8)

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ అత్యంత గొప్ప లక్ష్య సాధనమైన ఇస్లాం విజయంను పూర్తి చేయుటకు అల్లాహ్ తాలా సన్నిధిలో ఎంతగా దుఆలు చేశారనగా, ఏ స్థాయిలో రోదించారనగా అందుకు ఉదాహరణ ఆౕ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంలో కాకుండా మరే ప్రవక్తలో కూడ కనిపించదు. ఇవియే గాకా హుజూర్ (స) అనేక వ్యాసాలు వ్రాసారు, లెక్చరులు ఇచ్చారు, వాగ్వివాదములు, చర్చలు జరిపినారు. వేల సంఖ్యలో ప్రకటనలు చేశారు. 80కిపైగా పుస్తకాలను వ్రాసారు. వారు తమ పుస్తకాలలో, ప్రకటనలలో ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి, ఖుర్‌ఆన్ మరియు తమ సత్యనిదర్శనము కొరకు రెండు పదుల సంఖ్యలో బహుమాన సవాలులు విసిరారు. కావున మేము ఈ వ్యాసంలో వారి (అ) బహుమానముల సవాలులను గూర్చి తెలియపర్చెదము.

1864– 1867 వరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇష్టం లేకున్నను సియాల్కొట్‌లో ఉద్యోగం చేశారు. ఇక్కడి నుండే వీరి ప్రచార కార్యక్రమము ప్రారంభమవుతుంది. క్రైస్తవ ఫాద్రీలు ముసల్మాను ఉలమాలను ఓటిమికి గురి చేయుచుండిరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందు వారి ఏ ఎత్తుగడలు కూడ పనిచేయలేక పోవుచుండెను. సియాల్కొట్ ధార్మిక వాతవరణంలో వారు విస్తరించిపోయారు. ఒక పేరు గాంచిన ఫాద్రీ బెట్లర్ వారి అభిమానిగా మారిరి. హుజూర్ (అ) ప్రసంగాలను వినుటకు పదే పదే హుజూర్ (అ) వద్దకు వచ్చేవారు. కొందరు ఈర్ష్య పరులు వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించిరి. కాని ఫాద్రీ వారికి ఈ విధముగా సమాధానమిచ్చెను.

"వీరొక గొప్ప వ్యక్తిత్వం గలవారు, తనను గురించి ఆలోచించడు, మీరు వారిని అర్థం చేసుకోలేరు. నేను వారిని బాగుగా అర్థం చేసుకున్నాను." (తారీఖే అహ్మదియ్యత్‌చ సంపుటి 1, పుట 93, ఎడిషన్ 2007, ఖాదియాన్)

1872 నుండి హుజూర్ (అ) రచనల యుద్ధంను ప్రారంభించారు. బెంగుళూరుకు చెందిన 10రోజుల వార్త పత్రిక మన్షూర్ ముహమ్మదిలో ఆగష్టు 25, 1872లో హుజూర్ (అ) మొదటి వ్యాసం ప్రచురించబడింది. ఆ వ్యాసం " అన్ని ధర్మాలపై ఇస్లాం ప్రాధాన్యత మరియు ఘనతతో కూడిన ప్రకటన" అనే శీర్షికను కల్గి ఉంది.

హుజూర్ (అ) ఇట్లు తెల్పిరి:

" మానవ వ్యవహారములు మరియు సంబంధాలన్నింటిలో నిజాయి తియే అన్ని ప్రత్యేకతలకు మూలము, ఆధారము. అందుకే ఒక నిజమైన ధర్మమును గుర్తించుటకు సులువైన మార్గమేమనగా, అది నిజాయితిని అలవర్చుకోవడం కోసం ఏ స్థాయి మేరకు ప్రోత్సాహంను, ప్రభావమును ఉపదేశిస్తుంది అని చూడాలి. "

వారు (అ) అన్ని ధర్మాల వారికి సవాలు విసిరారు.

## విషయ సూచిక


సంపాదకీయం 01

పవిత్ర ఖుర్‌ఆన్ 02

హదీస్ 02

ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 02

"ఒక గొప్ప ధార్మిక సమ్మేళనం" 03

లాహొర్ యొక్క విశ్వాసభరిత మరియు స్వయముగా వీక్షించిన అద్భుత దృశ్యం. హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ ఖాదియాని రజియల్లాహు తాలా అనుహు గారి కలంతో.

" జంగే ముఖద్దస్ " 09

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు డిప్టి అబ్దుల్లాహ్ ఆథమ్‌కు జరిగిన ఒక గొప్ప వాగ్వివాదము:

"హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యనిదర్శనం– శత్రువుల వినాశన కోణంలో" 15

**నన్ను పంపిన అల్లాహ్ ప్రమాణముగా, అతనితో అసత్యమును అంటగట్టుట శాపగ్రహీతుల కార్యము. అతడే నన్ను మసీహ్ మౌవూద్‌గా చేసి పంపెను.... నాపై అవతరించుచున్న పవిత్ర దైవవాణి హ(జ్రత్ మూసా, హ(జ్రత్ ఈసా, హ(జ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంపై తన శాసనమును అవతరింపజేసిన అల్లాహ్ శాసనమని నేను దైవ గృహములో నిలబడి ప్రమాణముతో చెప్పగలను.**

## (పవిత్ర ఖుర్ఆన్ బోధనలు)

❁ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ۝ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ ۝ (الفاتحہ:7،6)

**అనువాదం:** మమ్ము సత్పథమున నడిపించుము. నీ అనుగ్రహమునకు పాత్రులైన వారి, ప్రకోపమునకు గురికాని వారి, దుర్మార్గులు కాని వారి మార్గము నందు నడిపించుము. (ఫాతిహా:6:7)

❁ وَاِذۡ اَخَذَ اللّٰهُ مِيۡثَاقَ النَّبِيّٖنَ لَمَاۤ اٰتَيۡتُكُمۡ مِّنۡ كِتٰبٍ وَّحِكۡمَةٍ ثُمَّ جَآءَكُمۡ رَسُوۡلٌ مُّصَدِّقٌ لِّمَا مَعَكُمۡ لَتُؤۡمِنُنَّ بِهٖ وَلَتَنۡصُرُنَّهٗ ؕ قَالَ ءَاَقۡرَرۡتُمۡ وَاَخَذۡتُمۡ عَلٰى ذٰلِكُمۡ اِصۡرِىۡ ؕ قَالُوۡۤا اَقۡرَرۡنَا ؕ قَالَ فَاشۡهَدُوۡا وَاَنَا مَعَكُمۡ مِّنَ الشّٰهِدِيۡنَ

**అనువాదం:** ప్రవక్తలతో అల్లాహ్ ఇట్లు ప్రమాణం చెయించెను. " నేను పవిత్ర గ్రంథమును, వివేకమును మీకు ఉపదేశించిన తరువాత ఒక ప్రవక్త మీ వద్దకు వచ్చి మీ వద్ద ఉన్నదానిని సమగ్ర మొనరించు వాడైనచో మీరతనిని తప్పక విశ్వసించి, మీరతనికి తప్పక సహాయము చేయుదు." ఇదియుననెను. " ఈ విషయమును మీరు స్వీకరింతురా? నాతో ప్రమాణము చేయుదురా?" వారిట్లనిరి. "మాకు అంగీకారమే" అతడనెను. " సాక్షిగా నుండుడు. నేను కూడ మీతో సాక్షిగా నున్నాను." (ఆలే ఇమ్రాన్ :82)

❁ وَمَنۡ يُّطِعِ اللّٰهَ وَالرَّسُوۡلَ فَاُولٰٓئِكَ مَعَ الَّذِيۡنَ اَنۡعَمَ اللّٰهُ عَلَيۡهِمۡ مِّنَ النَّبِيّٖنَ وَالصِّدِّيۡقِيۡنَ وَالشُّهَدَآءِ وَالصّٰلِحِيۡنَ ۚ وَحَسُنَ اُولٰٓئِكَ رَفِيۡقًا ۔ (النساء:70)

**అనువాదం:** అల్లాహ్‌కు, ఈ ప్రవక్తకు విధేయులైన వారు అల్లాహ్ వరమును పొందిన వారితో నుందురు. (అనగా) ప్రవక్తలు, సత్యమూర్తులు, ఆత్మార్పణము చేసుకున్న వారు, ధర్మమూర్తులు, వీరు పరమ స్నేహితులు. (నిసా: 70)

## (హదీస్ వెలుగులు)

۞ عَنۡ اَبِیۡ هُرَیۡرَةَ رَضِیَ اللّٰهُ عَنۡهُ عَنِ النَّبِیِّ صَلَّی اللّٰهُ عَلَیۡهِ وَسَلَّمَ قَالَ : لَا تَقُوۡمُ السَّاعَةُ حَتّٰی یَنۡزِلَ عِیۡسَی بۡنُ مَرۡیَمَ حَکَمًا مُقۡسِطًا وَاِمَامًا عَدۡلًا فَیَکۡسِرُ الصَّلِیۡبَ وَیَقۡتُلُ الۡخِنۡزِیۡرَ وَیَضَعُ الۡجِزۡیَةَ وَیَفِیۡضُ الۡمَالَ حَتّٰی لَا یَقۡبَلَهٗ اَحَدٌ۔

**అనువాదం:** హ(జ్రత్ అబూ హురైరహ్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. సమానత్వ స్వభావం, న్యాయ నిర్ణయేత, న్యాయాధికారి అయిన ఈసా ఇబ్నే మరియం అవతరించనంత వరకు ప్రళయకాలం సంభవించదు. (వారు అవతరించిన తరువాత) వారు సిలువలను పగల గొట్టెదరు, పందులను సంహరించెదరు, పన్నుల విధానంను రద్దు చేయుదురు. వారు ధనమును పంచిపెట్టును కాని ప్రజలు దానిని స్వీకరించుటకు సిద్ధముగా ఉండరు. **(సునన్ ఇబ్నే మాజ, బాబ్ ఫితనుద్దజల్ వ ఖురూజ్ ఈసా ఇబ్నే మరియం, వ ఖురూజ్ యాజూజ్ వ మాజూజ్)**

۞ عَنۡ حُذَیۡفَةَ بۡنِ یَمَانٍ قَالَ : قَالَ رَسُوۡلُ اللّٰهِ صَلَّی اللّٰهُ عَلَیۡهِ وَسَلَّمَ : اِذَا مَضَتۡ اَلۡفٌ وَ مِائَتَانِ وَاَرۡبَعُوۡنَ سَنَةً یَبۡعَثُ اللّٰهُ الۡمَهۡدِیَّ (النجم الثاقب، جلد2، صفحہ209)

అనువాదం: హ(జ్రత్ హుజైఫా (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. 1240 (సం॥) ల తరువాత అల్లాహ్‌తాలా మహ్దిని అవతరింపజేయును. **(నజిముస్సాఖిబ్ 2, పుట 209).**

## (హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశములు:)

ఆం హ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత నూతన శాసనము అవతరించబడు సందేశహరుడు, వారి మాధ్యస్థము లేనిదే ప్రవక్తలో లీనమై ఆకాశమున ముహమ్మద్, అహ్మద్ అను నామములు పొందని వ్యక్తి సందేశహరునిగా ప్రళయ దినము వరకు రాలేడు. ఉచితముగానే ప్రవక్తృత్వ బిరుదు ప్రసాదించబడదు. وَمَنِ ادَّعٰی فَقَدۡ کَفَرَ ఇటుల ప్రకటించు వ్యక్తి అవిశ్వాసి అగును. వాస్తవానికి అపరిచిత తెర యున్నంత వరకు ఎవరైనా సందేశహరుడు అనబడినచో ఆ వ్యక్తి ఖాతమ్ అను ముద్రను తొలిగించు వ్యక్తి అగునను రహస్యము ఖాతమన్నబియ్యీన్‌లో గలదు. కాని ఎవరైనా ఈ ఖాతమున్నబియ్యీన్‌లోనే పూర్తిగా లీనమైనచో అపరిచితము లేనందున అతని పేరే పొందినచో పరిశుద్ధ దర్పణము వలె అతనిలో ముహమ్మద్ ముఖము దర్శనమిచ్చినచో ముద్రను తొలగించకుండానే అతను సందేశహరుడనబడును. ఎందుకనగా అతను ఛాయ రూపంలో ముహమ్మదే. ఛాయరూపంలో ముహమ్మద్, అహ్మద్ అని నామకరణం చేయబడిన వ్యక్తి ప్రవక్తృత్వ ప్రకటన చేసినను సయ్యద్నా ముహమ్మద్ (సల్లం) ఖాతమున్నబియ్యీన్ గానే యుందురు. ఎందుకనగా ఈ రెండవ ముహమ్మద్ (సల్ల) ఆ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రూపమే. వారి నామమే. కాని ముద్రను తొలిగించకుండా ఈసా అలైహిస్సలాం రాలేరు. ఎందుకనగా వారి ప్రవక్తృత్వము వేరే ప్రవక్తృత్వం. ఛాయ రూపంలో కూడ ఎటువంటి వ్యక్తి సందేశహరుడు, ప్రవక్తగా రాలేనిచో ఈ సూక్తికి అర్ధమేమిటి?.

اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ۝ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ

ఈ భావములో నేను ప్రవక్తృత్వము, అవతరణను తిరస్కరించను, ఈ భావములోనే సహీ ముస్లింలో మసీహ్ మౌవూద్ సందేశహరుడని నామకరణం చేయబడును. అల్లాహ్ తరుపున పరోక్ష వార్తలు పొందు వ్యక్తి సందేశహరుడనక మరే నామముతో పిలువబడునో చెప్పగలరు. ముహద్దిస్ అని నామకరణం చేయబడునంటే ఏ నిఘంటవులో తహ్‌దీస్ అను పదమునకు పరోక్ష వార్తలు పొందువాడని లేదు. కాని ప్రవక్తృత్వమనగా పరోక్ష వార్తలు పొందుట. నబి అను పదము అరబి, ఇబ్రానీలో ఒకే విధముగా గలదు. ఇబ్రానీలో నాబి అందురు. సందేశహరునికి శాసనము తప్పనిసరి కాదు. ఇది కేవలం అనుగ్రహమే. దీని ద్వారా పరోక్ష వార్తలందును. నేను నాటికి సుమారు 150 భవిష్యవాణీలు పొంది స్పష్టముగా పూర్తి అయినట్లు స్వయముగా చూచినాను. అలాంటప్పుడు నేను నా గురించి సందేశహరుడు, ప్రవక్త అను నామమును ఎందుకు తిరస్కరించగలను. అల్లాహ్ స్వయముగా నాకీ నామములు సూచించినప్పుడు నేనెందుకు నిరాకరింతును, అతను తప్ప ఇతరులతో ఎందుకు భయపడుదును. నన్ను పంపిన అల్లాహ్ ప్రమాణముగా, అతనితో అసత్యమును అంటగట్టుట శాపగ్రహీతుల కార్యము. అతడే నన్ను మసీహ్ మౌవూద్‌గా చేసి పంపెను. పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను నేను విశ్వసించినట్లు ఇసుమంత కూడ తేడా లేకుండా నాకందిన అల్లాహ్ వాణిని కూడ నేను విశ్వసింతును. వరుస సంకేతములతో దాని సత్యము నాపై స్పష్టమైనది. నాపై అవతరించుచున్న పవిత్ర దైవవాణి హ(జ్రత్ మూసా, హ(జ్రత్ ఈసా, హ(జ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంపై తన శాసనమును అవతరింపజేసిన అల్లాహ్ శాసనమని నేను దైవ గృహములో నిలబడి ప్రమాణముతో చెప్పగలను. నా కొరకు భూమ్యాకాశములు కూడ సాక్ష్యమిచ్చినవి. నేను అల్లాహ్ ప్రతినిధినని భూమ్యాకాశములు ప్రకటించినవి. కాని భవిష్యవాణీల అనుసారము తిరస్కరించబడుట కూడ తప్పనిసరి. అందుకే హృదయములపై తెరలు పడియున్న వ్యక్తులు స్వీకరించరు. అల్లాహ్ సదా తన ప్రవక్తలకు సహకరించినట్లు తప్పక నాకు సహకరించునని నాకు తెలుసు. అల్లాహ్ సహాయము వారికి లేనందున నాకెదురుగా ఎవరు నిలబడలేరు. (ఏక్ ఘలతికా ఇజాలహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 208)

## "ఒక గొప్ప ధార్మిక సమ్మేళనం" లాహోర్ యొక్క విశ్వాసభరిత మరియు స్వయముగా వీక్షించిన అద్భుత దృశ్యం.

### హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ ఖాదియాని రజియల్లాహు తాలా అనుహు గారి కలంతో

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రఖ్యాత ఉపన్యాసం " ఇస్లాం తత్వ జ్ఞానం" ను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన సోదరుడు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ (రజి) గారు " ఒక ధార్మిక సభ ఇస్లాం తత్వ్ జ్ఞానపు ప్రసంగం" అనే అంశంపై జులై 20, 1946లో ఒక వ్యాసాన్ని రచించారు. ఈ వ్యాసములో సోదరులు ఆనాటి బహిరంగ సభలో ఆ ఉపన్యాసంను తన కన్నులతో వీక్షించిన ఆ అద్భుత, విశ్వాస భరిత విషయాలను తమ ఈ వ్యాసంలో పేర్కొనడం జరిగింది. కావున పాఠకులకు ప్రయోజనం చేకూర్చుటకై సీరతుల్ మహ్దీ రెండవ సంపుటి నుండి ఆ వ్యాసమును సేకరిస్తూ పాఠకులకు అందించడం జరుగుతుంది.

(1) సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రచార ఉత్సాహం, దైవ ఏకత్వంను స్థిరపర్చుటకు గల శ్రద్ధ, ఆసక్తిని అంచన వేయడం మానవీయ శక్తికి అతీతం. అల్లాహు ఆలము హయిసు యజ్అలు రిసాలతహు. ఇతర ధర్మాలపై ఇస్లాం ధర్మపు వైభవాన్ని చాటిచెప్పుటనే సకల లోకాల అల్లాహ్ హుజూర్ (అ) బాధ్యత, కర్తవ్యముగా నిర్ణయించెను. ఈ ప్రత్యేక సేవానుగ్రహము లభించిన వారు బల్లిఘ్ మా ఉన్జిలా ఇలైక మిన్ రబ్బిక ఫ ఇన్ లం తఫ్అల్ ఫమా బల్లఘ్త రిసాలతహు అను దైవాదేశముపై ఎల్లప్పుడు ఆచరిస్తూనే ఉంటారు.

హుజూర్ పుర్‌నూర్ ప్రచార హక్కును చెల్లించుటలో ఏనాడు ఎలాంటి నిర్లక్ష్యమును వహించలేదు. ఏనాడు బాధ్యతా రహితముగా వ్యవహరించలేదు. రాత్రింభవళ్ళు హుజూర్ (అ) గారు ప్రచార ఆలోచనలలోనే నిమగ్నమై ఉండేవారు. చేతికి అందివచ్చిన ఏ అవకాశాన్ని వదులుకునే వారు కాదు. కూర్చునప్పుడు, నిలబడినప్పుడు, నడుస్తున్నప్పుడు, ప్రయాణిస్తునప్పుడు, ఏకాంతలో, సమూహంలో మొత్తానికి అన్నివేళలలో ప్రచార ఆలోచనలలోనే లీనమై ఉండేవారు. కావున హుజూర్ (అ) పుర్‌నూర్ గారి జీవితంలోని ప్రతీపుట, జీవనపు అనుక్షణం వీరికి సాక్ష్యముగా నిలిచాయి. చాలా కాలపు అధ్యాయణం, హుజూర్ (అ) రచనల ఆంతర్యమును ప్రక్కన పెట్టి కేవలం డిసంబర్ 9, 1890లో ప్రచురించబడిన ఒకటి రెండు పుటల ప్రకటనను సత్సంకల్పముతో, అనూయరహితముగా చూసినచో నా ఈ అభిప్రాయాన్ని అంగీకరించెదరు. హుజూర్ (అ) గారిలో ఉన్నటువంటి నిజమైన తపన, సంకల్ప సిద్ధివలనే అల్లాహ్ తాలా కూడ వారికి అసాధారణమైన సహాయ సహకారాలను అందించెను. ఊహకందని మార్గాల ద్వారా అవకాశాలను అందించాడు. హుజూర్ (అ) కృతజ్ఞత భావంతో దేవుని అనుగ్రహాలను, ఉపకారాలను పదే పదే ప్రస్తావించుతూ వచ్చారు.

" దేవుని అనుగ్రహాలు, ఉపకారాలు మనపై ఏ స్థాయిలో కురుస్తున్నాయో చూడండి. ఒకవైపు నా మనస్సులో ఏదేని కోరిక కల్గినప్పుడు లేదా ఏదేని అవసరం ఎదురైనప్పుడు మరో వైపు అల్లాహ్ తాలా వాటిని నెరవేర్చుటకు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తున్నాడు."

(2)1892వ సం॥పు రెండవ అర్ధభాగంలో అనుకోకుండా ఒక అపరిచిత వ్యక్తి సాధువు, ముని వలే కాషాయపు వస్త్రాలను ధరించి షగున్ చందర్ పేరుతో ఖాదియాన్‌లో ప్రకటితుడైనాడు. కొన్ని రోజులలోనే అతడు నిర్మొహమాటంగా మన సమావేశాలలో పాల్గొనుటకు వచ్చేవాడు. ఒకటి రెండు సార్లు అతడు సయ్యదినా హజ్రత్ హకీముల్ ఉమ్మత్ మౌలానా మౌల్వీ నూరొద్దీన్ రజియల్లాహు అనుహు గారి సమావేశాలలో పాల్గొన్నాడు. ఆ మరుసటి రోజునుండే అతడు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారితో ఉదయం, సాయంత్రం కాలి నడకకు వెళ్ళి హుజూర్ గారి ప్రత్యేక అనుగ్రహానికి కారకుడైనాడు. ఎందుకనగా అతడు సత్యాన్వేషణతో నిదర్శనాన్ని ఆకాంక్షిస్తూ, తన ఆధ్యాత్మిక దాహంను తీర్చుకొనుటకై సుదూర ప్రాంతం నుండి, గ్రామాలను, పల్లెలను దాటివేస్తూ తన ఆకాంక్షను, లక్ష్యమును నెరవేర్చుకొనుటకై పవిత్రమైన ఖాదియాన్ నగరానికి చేరుకొనెను. ఏదో సాధించుకొనియే తిరిగి వెళ్ళాలి అనే సంకల్పంతో వచ్చాడు. అతని సత్సంకల్పం వలనే పరుడైనను అతి త్వరలో మనలో ఒకరిగా మెలిగెసాగెను. అతడు తన అవసరానికో, ఆర్థిక సహాయానికో వచ్చిన సాధువు వలే లేదు, రూపాయలను జమ చేసుకోవడం కోసం ఖాదియాన్‌లో ఖజానాను పంచిపెట్టు చున్నారని కూడ రాలేదు. అతడు నిజానికి సత్యాన్వేషకుడే. సత్య నిదర్శంను వీక్షించుటకే వచ్చాడు. అలా కానిచో దేవుని ప్రియమైన దాసుడు, ప్రతి ఒక్కరిని దివ్వదృష్టితో చూసువారు, దేవుడు అందించిన దివ్య తేజస్సుతో వీక్షించువారు అంత త్వరగా అతని వైపు మ్రొగ్గు చూపరు.

(3) షగూన్ చందర్ ఒక విద్యావంతుడు. నిజాయితి పరుడు. అతడు ప్రభుత్వరంగంలో ఉన్నత పదవిని అదిరోహించినవాడు. కొన్ని ఘటనలు, తొలిగిపోని ప్రపంచపు అనిశ్చితి ఆలోచనలు అతని మనస్సు, మేధస్సులపై ప్రభావం చూపాయి. అతని భార్యపిల్లలు, బంధువులు అందరు అతని నుండి దూరమైనారు. చివరికి అతడు ఒంటరివాడైనాడు. మనస్సులో, మేధస్సులో ఉద్భవించిన ఆలోచనలు రోజురోజుకు అధికం కాసాగాయి. పరి సమాప్తమయ్యే ఈ ప్రపంచపు ప్రభావం, ఆలోచనలు అతనిని అజేయుడు, స్థిరత్వముగల దైవంవైపు మళ్ళించాయి. అందుకు ప్రభావితమైన అతడు ఉద్యోగాన్ని వదిలి, సత్యాన్వేషణకై సాధువుగా మారి అన్వేషణ ప్రారంభించాడు. అలా ఎంత కాలం, ఎక్కడెక్కడ తిరిగాడో తెలియదు. అతడు ఏమి చూసాడో, ఏమి విన్నాడో చివరికి అతనికి మన నాయకుడు, నేటి కాలపు మార్గదర్శకుడి చిరునామాను చెప్పి ఖాదియాన్‌ను చూపించడం జరిగింది. ఫలితముగా అతడు సహృదయముతో, స్వచ్ఛత, అభిమానంతో ఖాదియాన్ చేరుకొని తన లక్ష్యసాధనలో లీనమైపోయాడు. హుజూర్ (అ) సాన్నిహిత్యంలో ఉంటూ అనుగ్రహాన్ని పొందసాగెను. ఎంతగా లీనమయ్యాడనగా అతని సంతోషం, సంతృప్తి, స్వాభిమానమును హుజూర్ (అ) సాన్నిహిత్యంలో, ఉపదేశాలలో పొందేవాడు. ఫలితముగా అతడు శాశ్వతముగా ఖాదియాన్‌లోనే ఉండాలని నిశ్చయించుకొనెను. కాని అల్లాహ్ తాలా అతని ద్వారా ఒక సంకేతమును చూపాలని భావించెను. ఒక అధ్భుతమును చూపాలని నిశ్చయించుకొనెను. అందుకోసమే ఆ శుభప్రదమైన దేవుడు ఇన్ని మార్పులను చేశాడు. ఈ సృష్టి అణువణులో ఒక ప్రత్యేకతను నింపాడు. చివరికి అతనిని ఖాదియాన్‌కు చేర్చినాడు. అతడు లాలా, తరువాత మిస్టర్, బావా చివరికి స్వామి షగున్ చందర్ పేరుతో పిలువబడ్డాడు.

(4) ఆతిథ్యమర్యాద ప్రవక్తల ప్రత్యేక విశిష్టత. హుజూర్ (అ)కు ఈ లక్షణములో చాలా ప్రావీణ్యతగలదు. వీటితో పాటు మర్యాదగా వ్యవహరించడం, ఉపకార లక్షణం, మోహమాటం వంటి లక్షణాలలో హుజూర్ స్వయముగా ఒక ఉదాహరణ. ఎదుటివారిని ఆనందింపజేయునట్టి గొప్ప లక్షణంతో పాటు, సానుభూతి, యోగక్షేమాలను చూసుకోవడం వంటి లక్షణాలలో హుజూర్ (అ) సాటిలేని ఆదర్శవంతలుగా నిలిచిరి. ఈ సుగుణాలు, ప్రాముఖ్యతలే గాకుండా సత్యత, వివేకం విజ్ఞత వంటివి కూడ హుజూర్ (అ)లో కనిపించును. ఇవి హుజూర్ (అ) గారికి అల్లాహ్ తాలాతో ఉన్నటువంటి అనుబంధము మరియు ఆధరణలకు నిదర్శనం. ఈ ప్రత్యేకతలతో పాటు దేవునితో సంభాషించడం, దుఆలు ఆమోదింపబడడం వంటి అనుగ్రహాలను చూసి

సత్యప్రియులు, పవిత్ర స్వభావికులు ప్రభావితం గాకుండా ఉండలేరు. ఈ వాస్తవము తెలియకపోవడం వలనే మూర్ఖులు మంత్ర, తంత్రాలు అని ప్రచారం చేస్తూ హుజూర్ పుర్‌నూర్‌ను ప్రపంచం నుండి దూరం చేయాలని ప్రయత్నించారు. స్వామి షగన్ చందర్ గారు కూడ వాటికి బలి అయ్యారు. వారు దేనినైతే అన్వేషించసాగిరో దానిని పొందలేక పోయారు. అలా చివరికి దేవుని ప్రత్యేక విజ్ఞత వలన అతను కోరుకున్న వన్నియు ఖాదియాన్‌లో లభించాయి. ప్రపంచములో మరెక్కడ చూడని అద్భుతాలను వారు ఖాదియాన్‌లో చూశారు. వారికి వారుకోరుకున్నది లభించినందుకు ఆనందించసాగిరి. చివరికి అల్లాహ్ తాలా వారికి అనుగ్రహించెను. కాని మన ప్రియతమ నాయకుడు కూడ అతని కంటే ఎక్కువ సంతోషించ సాగిరి. అందుకు కారణం అల్లాహ్ తాలా హుజూర్ (అ) గారి మనోవాంచను నెరవేర్చుటకు షగన్ చందర్ వంటి ఒక వ్యక్తిని సృష్టించాడు.

(5) పవిత్ర ఖుర్‌ఆన్ మహిమలు, అద్భుతాలు, వైభవంను మరియు ఇస్లాం యొక్క ఉపకారములను గూర్చి తెలియజేయుటకు సర్వధర్మ సమ్మేళనం నిర్వహించబడినచో ఎంత బాగుండును అని హుజూర్ (అ)గారికి చాలా కోరిక ఉండేది. ప్రతి ధర్మము నుండి ఒక ప్రతినిధి తన ధర్మ విశిష్టతలను అందులో ప్రస్తావించవలెను. తద్వారా ఆ పోటాపోటిలో అల్లాహ్ పేరు కీర్తించబడాలి, ఇస్లాం మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యత ప్రజలకు తెలియాలి. కావున హుజూర్ గారి ఈ కోరికను నెరవేర్చడం కొరకు దయా మయుడైన అల్లాహ్ తాలా స్వామి గారిని ఖాదియాన్ తీసుకవచ్చాడు. వారు హుజూర్ అలైహిస్సలాం గారి ఈ ఆలోచనను సత్యము, అసత్యములను కొలచు నిజమైన కొలమానంగా భావించి ఈ సమ్మేళనం నిర్వహించబడుటలో తమ వంతు బాధ్యతలను నెరవేర్చిరి. చివరి వరకు ఒక సేవకుడిగా అన్ని పనులను చక్కబెట్ట సాగెను. హైందవుడు కావడం వలన మరియు కాషాయ వస్త్రములను ధరించడం వలన, ఆపై పాండిత్యం వంటి అనుభవాలు ఉండడం వలన ఒక వర్గంలో వారికి ప్రాముఖ్యత ఏర్పడింది. ఫలితముగా వారి ఆలోచనను పరిశీలించ సాగిరి. అలా ఆ సమ్మేళన నిర్వాహణకు ఒక అడుగు ముందుకు పడింది. కేంద్రీయ మార్గదర్శకాలు, సలహాలు, సూచనలు వంటివి వారికి ఎదురయ్యే సమస్యలకు పరిష్కారముగా లభించాయి. ఈ సమ్మేళన బరువు బాధ్యతలను మోయడం కొరకు వారికి అన్ని విధాలుగా సహాయ సహకారములు, ప్రోత్సాహం కూడ లభించసాగెను. కొన్ని సార్లు స్వయముగా వారే ఖాదియాన్ వచ్చేవారు. మరికొన్ని సార్లు ప్రతినిధుల ద్వారా అవసరాలను పూర్తి చేయించేవారు. అలా ఒక్కొక్క ప్రయత్నం చేస్తూ అనుకున్న లక్ష్యం అనగా సమ్మేళన నిర్వాహణ కనిపించే స్థాయికి చేరుకున్నారు. హుజూర్ పుర్‌నూర్ గారి మార్గదర్శకంలో ఒక ప్రణాళికను ఏర్పాటు చేయడం జరిగింది. పని చేయు వ్యక్తులు. నిర్వాహణకు అయ్యే ఖర్చుల ఏర్పాట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమకూర్చడం వలన ఆ ప్రణాళికలో ప్రాణం కనిపించ సాగింది. అదే విధముగా స్వామి షగన్ చందర్ గారు హుజూర్ అలైహిస్సలాం గారి ఈ ఆకాంక్ష నెరవేరుటలో ఒక గొప్పమైన దేవదూతగా నిలిచారు.

(6) చివరికి దేవుడా! దేవుడా! అంటూ కష్టాలన్నింటిని దూరం చేసుకుంటూ ఎడారులను, అడవులను దాటుకుంటూ ముందుకు వెళ్ళినప్పుడు సర్వధర్మ సమ్మేళన సభకు తేదీలు నిర్వహించబడ్డాయి. ఆ తేదీలు 26 నుండి 28 డిసెంబర్ 1896 నిర్ణయించబడ్డాయి. టవున్ హాల్ లాహొర్‌లో ఈ సభను నిర్వహించబడునని ప్రకటన చేయబడింది. ఆ తరువాత విద్యావేత్తలు, గౌరవనీయులు, అధికారులు మొ॥వారితో ఒక కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. వారి బాధ్యతలు వారికి అప్పగించడం జరిగింది. ఈ విషయం తెలిసిన తరువాత హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఒకరికి ఇహపరలోకాల సార్వభౌమాధికారం లభించినంతగా ఆనందించారు.

ఆ తరువాత హుజూర్ (అ) ఈ సభ కోసం ఒక వ్యాసాన్ని వ్రాయడం ప్రారంభించారు. కాని దైవికంగా హుజూర్ గారు అనారోగ్యానికి గురైనారు. అలా చాలా కాలం అనారోగ్యంగానే ఉన్నారు. మరోవైపు సభ తేదీలు దగ్గర పడుచుండెను. వ్యాసం ఎక్కడ పూర్తి గాకుండ మిగిలిపోతుందోనని ఆందోళన ప్రారంభమైనది. హుజూర్ గారు అనారోగ్యముగా ఉండికూడ బాధను భరిస్తూ వ్యాసం వ్రాయడం ప్రారంభించారు. మరోవైపు కీ॥శే॥హజ్రత్ మౌలానా మౌల్వీ అబ్దుల్ కరీం సాహెబ్ రజియల్లాహు గారు ఆ సమయంలో ఒకపనిపై సియాల్‌కోట్‌కు వెళ్ళి అనారోగ్యానికి గురి కావడం వలన వారు కూడ సభలో పాల్గొంటారనే నమ్మకం లేకుండా పోయింది. ఈ విషయమై చాలా రోజుల వరకు చర్చించి చివరికి ఈ వ్యాసం ఖ్వాజ కమాలొద్దీన్ గారితో చదువించాలని నిశ్చయించుకున్నారు. ఈ క్రమంలోనే ఈ తీర్మాణం చేయబడింది.

(అ) హుజూర్ (అ) గారి వ్యాసాన్ని గౌ॥ మున్షి జలాలొద్దీన్ గారు, గ్రామం బిలాని, జిల్లా గుజ్‌రాత్ గారు ప్రతులలో వ్రాయుదురు. ఆ ప్రతులను హజ్రత్ పీర్ జి సిరాజుల్ హఖ్ నుఅమాని గారు పుస్తక రూపంలో వ్రాసెదరు. తద్వారా ఖ్వాజా గారికి చదువుటలో ఎలాంటి ఇబ్బంది కలుగకుండ చూడవచ్చును. కాని హుజూర్ పుర్‌నూర్ మరల అనారోగ్యానికి గురి కావడం వలన ఈ వ్యాసంను పూర్తి చేయడం ఆలస్యమైంది. అందుకు పై ఇరువురు ప్రముఖులు కలసి పరస్పర సహకారంతో ఆ వ్యాసాన్ని పూర్తి చేశారు.

(ఆ) ఈ వ్యాసంలో ఉన్నటువంటి ఖుర్‌ఆన్ సూక్తులను, హదీసులను, అరబి పంక్తులను వేరొక చోట వ్రాయించి ఖ్వాజా గారికి బాగా గుర్తు చేయించాలి. ఫలితముగా సభలో చదువుచున్నప్పుడు ఎలాంటి తప్పులు పొరపాట్లు జరుగకుండా చూడవచ్చును. లేదా చదవడంలో ఎలాంటి ఆటంకం లేకుండా చూసి వ్యాసాన్ని మాధుర్య వంతముగా, ప్రభావవంతముగా చేయవచ్చును.

(7) హుజూర్ (అ) వ్రాసినటువంటి ఈ వ్యాసమును ప్రతిరోజు ఉదయం వేళ కాలినడకకు వెళ్ళినప్పుడు ఒక్కొక్క పదాన్ని చదివి వినిపించడం జరిగేది. హుజూర్ గారు ఏ పుస్తకం వ్రాసినను, ప్రకటన చేయించినను, సంచికను వ్రాయించినను అందులోని వ్యాసాన్ని పదే పదే సమావేశంలో వినిపించేవారు. ప్రతిరోజు హుజూర్ (అ) గారితో కాలినడుకకు వెళ్ళేవారికి ఆ వ్యాసం గుర్తు అయ్యేది. ఆ రోజులలో ఉదయం వేళ నడిచే కాలి నడక ఖాదియాన్ నుండి ఉత్తరం వైపునకు గల బటర్‌కు కొనసాగేది. ఈ వ్యాసాన్ని వినాలనే ఉద్దేశంతో ఖాదియాన్‌లో ఉన్నటువంటి అహ్మదీయులు ఎంతో సంతోషంగా హుజూర్ గారి ఉదయం కాలినడకలో పాల్గొనేవారు. వారి సంఖ్య

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

సుమారుగా 15, 20, 25 వరకు ఉండేది. వ్యాసానికి చెందిన ఏదేని విషయపు వివరణ కూడ హుజూర్ (అ) గారు కొన్ని సందర్భాలలో చేసేవారు. ఈ వ్యాసాలు, ఉపన్యాసాలు, క్రొత్త క్రొత్త విషయాలు, అద్భుతమైన భావాలు, విశ్వాసభరిత వాఖ్యాలు, ఆధారాలతో నిండి ఉండేవి. ఆ రోజులలో హుజూర్ (అ) గారు అనారోగ్యముతో ఉన్నప్పటికి ఉదయం వేళ కాలినడకకు వెళ్ళి ఈ వ్యాసం వినిపించేవారు. ఆ సమయంలో మౌల్వీ అబూ సయీద్ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ యొక్క కొందరు గూడచారులు హుజూర్ గారి వ్యాసం విని బటాల్వీకి వినిపించేవారని తరువాత కాలంలో తెలిసింది. కావున హుజూర్ (అ) గారు సమయ స్ఫూర్తితో ముత్యాలతో కూర్చిన హారంగా ఏర్పాటు చేసిన ఖుర్ఆన్ సూక్తులను వాటి వివరణలను మౌల్వీ గారు తన వ్యాసంలో ఒకేచోట జమా చేయడం జరిగింది. ఫలితముగా అతని వ్యాసంలో సమయ స్ఫూర్తి, ఒకదానికి మరొకటి అనుబంధం వంటివి ఏమి కనిపించ లేదు.

(8) ఖ్వాజా కమాలొద్దీన్ గారు వ్యాసాన్ని చదవడం ప్రారంభించేవారు. ఎలా చదువాలి అనే విధానాన్ని అభ్యాసం చేస్తున్నారు. పాఠకులను ముగ్దులను, ప్రభావితులను చేయడం కొరకు చదవడంలో, వినిపించడంలో ఒక క్రొత్త విధానాన్ని ప్రదర్శించుటకు ప్రయత్నించసాగిరి. ఖుర్ఆన్ సూక్తులు, అహదీస్‌లు, అరబి పదాలు, పంక్తులను గుర్తుచేయుటకు అభ్యాసం చేయుచుండిరి. అల్లాహ్ తాలా ఖ్వాజా గారికి ఉర్దు చదవడంలో ఉన్నటు వంటి ప్రావీణ్యం ఖుర్ఆన్ సూక్తులను చదవడంలో ఎంత ప్రయత్నించినను లభించక పోవుచుండెను. ఆ ఆసక్తిని ఖ్వాజా గారు ఎంత ప్రయత్నించినను, ఎంత అభ్యాసం చేసినను ఆ లోపాన్ని సరిచేసుకోలేక పోయారు. పైగా ఆ రోజులలోనే ఖ్వాజాగారి మిత్రుల ద్వారా ఈ వ్యాసం గొప్పదనుటలో, ఆ వ్యాసము పవిత్రమైనది, అద్భుతమైనదనుటలో కొంచం అనుమానం ఉన్నట్లు తెలిసింది. అందువలన దాని ప్రభావం వారు చదువి వినిపించే విధానంపై తప్పక చూపసాగింది. ఈ విషయం హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వరకు చేరి ఉండవచ్చుననుటలో కూడ ఎలాంటి ఆశ్చర్యము లేదు.

(9) సభకు కొన్ని రోజుల ముందే అల్లాహ్ తాలా దైవవాణి ద్వారా ఈ వ్యాసాన్ని గూర్చి ఈ విధముగా శుభవార్తనందించెను. " ఈ వ్యాసం అన్ని వ్యాసాలపై విజయం సాధించును" దీని మన్నన హృదయాలలో స్థిరపడిపోవును. పైగా ఈ విషయం " ఒక సత్య చిహ్నముగా" నిలిచిపోవును. కావున ఈ క్రమంలోనే హుజూర్ పుర్‌నూర్ గారు డిసెంబర్ 21, 1896న ఈ శీర్షికతో ఒక ప్రకటనను ప్రచురించిరి.

"సత్యన్వేషకులకు ఒక గొప్ప శుభవార్త"

ఈ శీర్షికను వ్రాసి లేఖకుడికి అప్పగించిరి. ఆ తరువాత నాలాంటి నిర్భాగ్యుడిని గుర్తుంచుకొని ఒక గొప్ప అవకాశంను కల్పించిరి. వారిట్లనిరి.

" మియాఁ అబ్దుర్రహ్మాన్! ఈ ప్రకటనను ప్రచురింపజేసి స్వయముగా దీనిని లాహోర్‌కు తీసుకవెళ్ళుము. మరియు ఖ్వాజా గారికి (వారు ఒక రోజు ముందు సభ ఏర్పాట్లను చూసేందుకు లాహోర్‌కు వెళ్ళిరి.) అందించి, నేను చెప్పినట్లుగా చెప్పుము. " ఈ ప్రకటనను అధిక సంఖ్యలో ప్రచురించి పంచి పెట్టుము. అవసరమున్నచో మరల ప్రచురించుము. మేము చెప్పినట్లుగా వారికి పదే పదే చెప్పిరమ్ము. ఎందుకనగా వారు కొన్ని సార్లు భయపడుతుంటారు. భయపడవలసిన అవసరం లేదని పదే పదే వారికి తెలియజేయుము. ప్రజల వ్యతిరేకత ఈ విషయంలో ఎలాంటి ఆటంకంను సృష్టించదు. ఒకరు ఆటంకం ఏర్పర్చినచో నిలుచుటకు ఇది మానవ కార్యము కాదు. ఇది దైవ కార్యము, ఏ పరిస్థితిలోనైన పూర్తి గావించబడుతుంది."

(10) ఈ ప్రకటన బహుశ అర్థ రాత్రి వరకు తయారైనది. ఆ రాత్రియే నేను ఆ ప్రకటనను తీసుకొని కాలినడకన బటాలకు బయలుదేరాను. డిసంబర్ 22, 1896నాటి మధ్యాహ్నం వరకు లాహోర్ చేరుకున్నాను. గౌ॥ ఖ్వాజా గారు ఆ రోజులలో లాహోర్‌లోని ప్రముఖ మస్జిద్ మస్జిద్ వజీర్ ఖాన్ వెనుక ఉన్నటు వంటి చిన్నపాటి వీధిలో ఉండేవారు. వారి ఆచూకిని తెలుసుకుంటూ వారి వద్దకు చేరుకున్నాను. ప్రకటనల బిండను, హుజూర్ ఆదేశాన్ని స్పష్టముగా వారికి వినిపించాను. పైగా అనేక సార్లు గుర్తుచేశాను. ఆ సమయంలో ఖ్వాజా గారితో పాటు మరో ఇద్దరు మిత్రులు కూడ ఉన్నారు. వారి పేర్లు నాకు సరిగా గుర్తుకులేవు. ఖ్వాజాగారు ప్రకటనల బిండను విప్పారు. ప్రకటనలో ఉన్న అంశాన్ని చదువినారు. వారి ముఖము సంతోషంతో వెలుగొందుటకు బదులుగా నిరాశ, నిస్పృహలతో నిండి పోయింది. నన్ను ఉద్దేశించి ఇలా అన్నారు:


''మియాఁ! మేము ఇక్కడ ఎలాంటి కష్టాలను ఎదుర్కొంటున్నామో హజ్రత్‌కు ఏమి తెలియును. వ్యతిరేకులు ఎంత బలంగా ఉన్నారో తెలుసా?. ఇలాంటి పరిస్థితులలో ఒకవేళ ఈ ప్రకటనను ప్రచురించినచో ఇది ఫిరంగిలో ఉన్నటు వంటి మందు గుండుకు నిప్పంటించినట్లు ఉండును. సభ జరుగడం కూడ సాధ్యం కాకపోవచ్చును. సమయానుకూలత, నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా చివరికి మనపై కూడ కొన్ని బాధ్యతలు ఉంటాయి కదా!. మంచిది, దేవుడు అనుకున్నది జరుగును. ఇన్శా అల్లాహ్!."

చివరికి ఆలోచించి, సలహాలు, అభిప్రాయాలు సేకరించి మంచి చెడులను చూసుకున్న తరువాత రెండవ రోజు లేదా మూడవ రోజు రాత్రివేళ, కొన్ని అంతగా సంచారం లేని ప్రదేశాలలో కొన్ని ప్రకటన పత్రాలను అంటించారు. వాటిని అంటించిన అంటించకపోయిన ఒకటే అన్నట్లుగా అంటించారు. ఎందుకనగా ఒకటి జనసంచారం అంతగా లేని ప్రదేశాలు, రెండవది చాలా పైకి అంటించడం జరిగింది. దాని ద్వారా ఆ ప్రకటనలను ఎవరు సరిగా చూడలేదు, చూసిన కూడ చదువుటకు వీలు లేకుండెను.

(11) నేను స్వయముగా చూసిన మరియు విన్న విషయమేమనగా, సయ్యదినా హజ్రత్ అఖ్దస్ గారి వ్యాసం యొక్క కొంత భాగమును ఖ్వాజా సాహెబ్ తమ వెంట లాహోర్‌కు తెచ్చుకున్నారు. ఆ తరువాత ఆ వ్యాసంను చదువే విధానం మరియు ఖుర్ఆన్ సూక్తులు పఠించడం వంటి అభ్యాసం కొనసాగుతూనే ఉంది. ఖ్వాజా గారు లాహోర్ వచ్చిన తరువాత వ్రాయబడిన వ్యాస భాగాలను లాహోర్‌లో ఉన్నటువంటి ఖ్వాజాగారికి అందజేసేవారు. ఈ పరంపర డిసంబర్ 25, 1896నాటి సాయంత్రము వరకు కొనసాగింది. లేదా డిసంబర్ 26, 1896నాటి ఉదయం వరకు కొనసాగి

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016) |
|---|---|

దుఆ ఆశించువారు: దర్గా ,
జమాఅత్ అహ్మదియ్యా విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)



ఉండవచ్చును.

(12) దైవానుగ్రహంతో సభ ప్రారంభమైనది. ఎంతో గొప్పగా, ఎంతో వైభవముగా ప్రారంభమైనది. నిజానికి భయంకరమైన వ్యతిరేకత, ఇబ్బందులు, సమస్యలు మొ॥నవాటినన్నింటిని ఎదుర్కొన్న తరువాత ప్రారంభమైనది. ఎన్నో పెద్ద పెద్ద ఆటంకములను కల్పించడం జరిగింది. ఎన్నో సాకులు, ఎవరి అర్థం కాని రీతిలో ఎత్తుగడలు వేయడం జరిగింది. కాని చివరికి హిందువులు, యూదులు, వారి సహాయకులు, సేవకుల ప్రయత్నాల వలన వాటన్నింటిని దాటుకుంటూ ముందుకు వెళ్ళడం జరిగింది. దైవవాణిలో తెల్పిన విధముగానే అక్కడ జరిగింది.

అల్లాహ్ అక్బర్ ఖరబుత్ ఖైబర్

శత్రువులు టౌన్ హాల్‌ను కిరాయికి దొరకకుండా అడ్డుపడ్డారు. అందుకు అల్లాహ్ తాలా దాని కంటే ఎక్కువ సౌకర్యవంతమైన ప్రాంతాన్ని ఏర్పాటు చేశాడు. ఇస్లామీయా హైస్కూల్ లోపలి భాగమంతటికి అనుమతి లభించినది. పెద్ద పెద్ద ద్వారములు, రెండస్థులు భవనం, పెద్ద పెద్ద ప్రాంగణాలు, పెద్ద పెద్ద గదులు, గేలరీలను కలుపుకున్నచో ఒక గొప్ప విస్తీర్ణం గల ప్రాంతము అది. పెద్ద పెద్ద సమావేశాలను నిర్వహించుటకు అనువైన ప్రదేశం అది. డిసంబర్ 26న సభ యొక్క మొదటి రోజు. అనుకున్న మేరకు ప్రజలు పాల్గొనలేక పోయారు. సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వ్యాసం 27వ తేది మధ్యాహ్న 1.30ని॥ సమయంలో చదువబడుటకు నిర్ణయించడం జరిగింది. దేవుని దయానుగ్రహం మరియు అతని కృపానుసారం హజ్రత్ మౌలానా మౌల్వీ అబ్దుల్ కరీం సియాల్‌కోటి గారు ప్రేమానుభూతులతో పరిపక్వం చెంది సమయాని కంటే ముందే లాహొర్‌కు చేరుకున్నారు. వారు లాహొరు చేరుకోవడం వలన అల్లాహ్ తాలా మాలో ఒక ఆనందంను, సంతృప్తిని కల్గించాడు.

(13) ప్రతికూల పరిస్థితులు, తీవ్ర వ్యతిరేకతలు, రకరకాల సమస్యలు, సమయానుకూలత సరిగా లేనందున భయం కల్గుచుండెను. అనుకున్న స్థాయిలో సభ జరుగదని ఆందోళన చెందసాగిరి. కాని వైభవోపేతుడైన అల్లాహ్ తన మహిమతో కూడిన గాలిని ఎలా వీచింపజేశాడనగా, దేవదూతల సైన్యం వారిని బలవంతముగా అక్కడికి చేర్చినట్లుగా వచ్చారు. వారి ప్రోత్సాహం వలన ప్రజల హృదయాలు మారిపోయాయి. వారి హృదయంలో ద్వేషం, పగలు కాకుండా ప్రేమానురాగాలు కలుగసాగాయి. వ్యతిరేకుల వ్యతిరేక కార్యకలాపాలు ఎరువు వలె పని చేసింది. అడ్డుకునేవారి, ఆటంకములు ఏర్పాటు చేయువారి అల్లరి ప్రజలను సభవైపు మళ్ళునట్లు చేసింది. ఫలితముగా వారు వడివడి అడుగులు వేస్తూ సభవైపు ప్రయాణించారు. అలా చేరుకోవడంతో ప్రాంగణాలు, చుట్టు ప్రక్కల ఉన్న గదులు, పైన ఉన్నటు వంటి గ్యాలరీలు అన్ని నిండుకున్నాయి. ప్రజలు ఎంత సంఖ్యలో చేరుకున్నారనగా అందరిని దగ్గరికి, సర్దుమనిగి కూర్చొమ్మని చెప్పడం జరిగింది. డిసంబర్ సెలవుల వలన అన్ని చోట్ల సభలు, సమావేశాలు, ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ప్రజలు వారి ప్రాపంచిక కార్యక్రమాలలో నిమగ్నమై ప్రాపంచిక ప్రయోజనాలను పొందుటకు ఉత్సాహకత చూపిస్తున్నప్పటికి ఒక ప్రత్యేక ధార్మిక సభలో, సమావేశంలో ఇంత భారీ స్థాయిలో పాల్గొనడం చూసి ప్రతి ఒక్కరు ఆ దృశ్యాన్ని చూసి ప్రభావితం కాలేక ఉండలేకపోయారు. అక్కడ పాల్గొన్న వారి సంఖ్య అసాధరణమైన రీతిలో, ప్రత్యేక దైవ ప్రోత్సహం, కరుణలతోననే చెప్పుకోవచ్చును. ఈ విషయాన్ని ఏ హిందువు గాని, సిక్కులు గాని, ఆర్య సమాజికులు గాని స్వీకరించక తప్పలేదు. ముసల్మానులకు, క్రైస్తవులకు, దేవ సమాజీకులకు ఎవరికి కూడ ఎలాంటి అభ్యంతరం లేకుండెను. అందరు, అన్ని తెగలకు చెందినవారు, ఈ మహాద్భుతాన్ని, అసాధారణ దృశ్యాన్ని చూసి ప్రభావితం కాకుండ ఉండలేక పోయారు .వారి హృదయాలు ప్రభావంతో మృదువుగా మారిపోయాయి. చూడడంలో, వినడంలో తేడా ఉంటుంది. ఆ సమావేశ కార్యక్రమాలు పదాలలో వర్ణించడం సాధ్యం కాదు. సంక్షిప్తముగా తెలియజేయునదేమనగా ఆ సభ నిశ్చయముగా ఒక గొప్ప వైభవంతో, అసాధారణమైనదిగా, అద్భుత దృశ్యకావ్యముగా గలదు.

(14) వ్యాసం చదవడం ప్రారంభించగానే ప్రజలు వారికి తెలియకుండానే ఆనందపరవళ్ళతో తూల సాగిరి. వారి నాలుకలపై నిస్సందేహముగా సుబ్‌హానల్లాహ్! సుబ్ హానల్లాహ్! అనే పదాలు ఉచ్చరించబడ్డాయి. విజ్ఞాన తత్వం, మిస్మరిజంతో అల్ప సంఖ్యాక ప్రజలను తూలలాడించ వచ్చును కాని, వేల సంఖ్యలో ఉన్నటువంటి సమూహాన్ని , అందులో విభిన్న శక్తులు, సిద్ధాంతాలు, ఆలోచనలు కల్గి ఉన్నవారు ఉన్నారు. అయినా కూడ వారు లోబడిపోవడం నిశ్చయముగా ఒక అద్భుతము మరియు మహిమగానే చెప్పుకోవచ్చును. హజ్రత్ మౌలాన మౌల్వీ అబ్దుల్ కరీం గారికి ఖుర్‌ఆన్ కరీంతో అమితమైన ప్రేమాభిమానాలు ఉండేవి. పైగా అల్లాహ్ తాలా కూడ వారి ఉచ్చరణలో ఒక మాధుర్యంను, తీపి దనమును సృష్టించాడు. కావున వారు ఆ సూక్తులతో అనుబంధము ఉన్నటు వంటి వ్యాసంను విని ప్రభావితం చెంది ఉత్సాహంగా, గాంభీరముగా ఖుర్‌ఆన్ సూక్తుల పఠనం చేసేవారు, అలా వారు చదివి వినిపిస్తున్నప్పుడు వారి మనోస్థితి, ఆనందం, మాధుర్యం అన్నియు కలసి ప్రేక్షకులను ప్రభావితం చేయసాగెను. అలా ఆ సమావేశం ఎంతో అద్భుతమైనదిగా కనిపించసాగెను. మొదటి నుండి చివరి వరకు ఖుర్‌ఆన్ సూక్తులు, వాటి అనువాదం, విశ్లేషణ, వ్యాసం మొత్తం ఎంతో ఉత్తమముగా, స్పష్టముగా, వివరణగా, ప్రభావితంగా ఉండెను. మౌలానా ఉచ్చరణలో ఎలాంటి తేడా రాలేదు, వారి ఉత్సాహంలో కూడ ఎలాంటి తగ్గింపు ఏర్పడలేదు. అనుభవమైన ఉచ్చరణ, ప్రవహిస్తున్నటు వంటి వ్యాస ధోరణి, వ్యాస విశిష్టత, విశ్వాస భరిత వంటివి అన్ని కలసి ప్రేక్షకులను మాయచేసినవి. హిందువులు, సిక్కులు, కఠినమైన ఆర్యసమాజీకులు, క్రైస్తవులుకూడ వారికి తెలియకుండానే సుబ్‌హానల్లాహ్! అని పలకడంను నేను స్వయముగా నా చెవులతో విన్నాను.

వేల సంఖ్యలో ఉన్నటువంటి ఈ సమావేశం విగ్రహాల వలే ఎలాంటి కదలిక లేకుండా, నిశ్చలస్థితిలో కూర్చున్నచోటనే కూర్చుండిపోయారు. వారి తలలపై పక్షులు వచ్చి కూర్చున్నవి అని చెప్పినను అందులో ఎలాంటి విచిత్రము లేదు. వ్యాస ఆధ్యాత్మికత మనస్సును రంజింప జేస్తుంది. ఆ వ్యాసంను చదువి వినిపించు శబ్దం కాకుండా చివరికి వారి ఉశ్చాస, నిశ్వాస శబ్దాలు కూడ వినిపించడం లేదు. చివరికి దేవుని మహత్యం వలన పశుపక్షాదులు కూడ మౌనంగానే ఉన్నాయి. వ్యాసం ఆకర్షించుకునే శక్తి అయస్కాంతపు శక్తి వలే ఉంది. దానిలో ఎలాంటి శబ్ద ఆటంకము లేదు. అలా సుమారుగా రెండు గంటల వరకు ఈ స్థితియే నెలకొని యున్నది.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్ 9949356387
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ



ఆ స్థితిని వివరించు సామర్థ్యం నాకు లేకపోవడం చాలా దురదృష్ట కరం. నేను అక్కడ చూసిన దృశ్యాలను, విన్న మాటలలో చివరికి ఒక వంతు మీకు తెలియజేసిన బాగుండేది. ఫలితముగా ఆ విజ్ఞాన అద్భుతము, మహిమల వైభవము ప్రపంచీకులకు తెలియ జేసినచో కనీసం సత్యాన్వేషకులు సత్యాన్ని వినేవారు, వారి హృదయాలు దీనిని స్వీకరించేవి. ఫలితముగా ప్రపంచములో పెరిగిపోతున్న పాపాలు, నేరాలు, నిర్లక్ష్యాలు దూరమై, వేల సంఖ్యలో ప్రజలు సత్యాన్ని స్వీకరించే వారు.

(15) మధ్యాహ్నం 3:30 గంటలు అవుతుంది. నిర్ణయించిన సమయం పూర్తి అయిపోయింది. ఫలితముగా ఆ మధురానుభూతినిచ్చు వ్యాసంలో విరామం ఏర్పడింది. తరువాత అరగంట మౌల్వీ ముబారక్ అలీ సియాల్‌కోట్ గారి వ్యాసం కోసం కేటాయించబడెను. వారు వెంటనే నిలబడి ప్రజల ఆకాంక్షను " ఈ వ్యాసాన్ని కొనసాగించాలి, ఇతరులకు సమయం కేటాయించే బదులు ఈ వ్యాసానికే సమయాన్ని కేటాయించాలి. ఈ వ్యాసాన్ని పూర్తిగా చదివి వినిపించుటకు అనుమతి నివ్వాలని " కోరుకుంటున్న కోరికను నెరవేర్చుటకు తన పూర్తి సమయాన్ని ఇవ్వాలని కోరుచూ తానే స్వయముగా ఈ విలువైన వ్యాసానికి తన సమయాన్ని, కోరికను కేటాయిస్తున్నట్లుగా సుముఖతను ప్రకటించారు. ఫలితముగా ఆ ప్రియమైన, మనోరంజకమైన , మనస్సును హత్తుకునే, ప్రభావితం చేయునట్టి వ్యాసమును ప్రారంభించడం జరిగింది. నాలుగు గంటలైనా కూడ వ్యాసం ఇంకా మిగిలే ఉంది. ప్రజల దాహం తగ్గుటకు బదులు ఇంకా పెరుగుతూనే ఉంది. ప్రేక్షకుల ఆకాంక్ష మరియు నిర్వాహకులు ఆసక్తి వలన ఈ వ్యాసం చదివి వినిపిస్తూనే ఉన్నారు. అలా 5:30 సమయమైనది. రాత్రివేళ యొక్క అంధాకారము తన నల్లటి దుప్పటిని పరుస్తుంది. తప్పని పరిస్థితులలో ఈ మధురమైన, విజ్ఞానభరితమైన, మనోరంజకమును కల్పించునట్టి సమావేశం ముగింపుకు చేరుకుంది. మిగిలిన వ్యాసం డిసంబర్ 29 నాటికి వాయిదా వేయడం జరిగింది.

దీని మాధుర్యం, మనోరంజికముతో అనుభూతి పొందని మనస్సే లేదు. దీని వైభవమును, విశిష్టతను కొనియాడని నాలుక లేదు. దానిని పొగుడుటలో, కీర్తించుటలో మమేకం కాని ఉచ్చరణయే లేదు. ఈ వ్యాసం అన్ని వ్యాసాలపై విజయం సాధించింది అని, తన విశిష్టత, ప్రత్యేకత, చాతుర్యతల వలన ఈ సభకే అందాన్ని తెచ్చిందని, ఆధ్యాత్మిక విజయానికి నాంది అని కొందరు తమ మాటలు, హావాభావాల ద్వారా దానిని వ్యక్తపర్చిరి. ఇవియే గాకా మేము స్వయముగా మా కన్నులతో చూశాము, మా చెవులతో విన్నాము. ఎంతో మంది హిందువులు, సిక్కులు ముసల్మానులను ఆలింగనం చేసుకుంటూ ఇలా తమ అభిప్రాయాలను వెల్లడించిరి.

"మిర్జా గారు ప్రవేశపెట్టినట్లుగా ఒకవేళ ఇవే ఖుర్ఆన్ బోధనలు, ఇదే ఇస్లాం ధర్మమైనచో మేము ఈ రోజు కాకపోయిన రేపటి రోజైన ఈ ధర్మాన్ని తప్పక స్వీకరించెదము. ఒకవేళ మిర్జా గారి ఇలాంటి ఒకటి రెండు వ్యాసాలు వినిపించినచో మా ధర్మము కూడ ఇస్లాంయే అగునని తెల్పుటలో ఎలాంటి మొహమాటం లేదు. "

(16) డిసంబర్27, నాటి సభ ముగిసిపోయింది. ప్రజలు వారి వారి గృహాలకు తిరిగి వెళ్ళిపోవుచున్నారు. సభ ప్రాంగణపు గుమ్మాల వద్ద ఇరువైపుల ఇద్దరు వ్యక్తులు నిలబడి సయ్యదినా హజ్రత్

ఇమామ్ వాఖ్యము.

"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"
(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)

దుఆ ఆశించువారు : ముహమ్మద్ నజీర్ అహ్మద్,
అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)

అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ప్రకటనను పంచి పెట్టుచున్నారు. ఆ ప్రకటనను హుజూర్ పుర్‌నూర్ గారు ప్రత్యేక ఆదేశాలు జారిచేస్తూ నా చేతుల మీదుగా ఆ ప్రకటనను పంపించారు. ఫలితముగా వాటిని ప్రముఖ కూడళ్ళలో అతికించాలని, జల్సా ప్రారంభించుటకు ముందే అధిక సంఖ్యలో వాటిని మరల ప్రచురించాలని కూడ ఆదేశించిరి. ఇవి కొన్నే ఉన్నాయి, అవసరాన్ని బట్టి మళ్ళీ లాహోర్ లోనే ప్రచురించగలరని కూడ అనుమతినిచ్చిరి. ఫలితముగా సత్యాన్వేషకులకు, సహృదయులకు దేవుని వైభవంతమైన చిహ్నాము అర్థం చేసుకొని దానిని స్వీకరించుటకు సిద్ధముగా ఉండెదరు. కాని జరిగిందేమనగా, ఖ్వాజా కమాలొద్దీన్ గారు భయపడడం వలన ముందుగా ప్రపంచీకులు దేవుని వైభవోపేతమైన చిహ్నామును చూసిన తరువాత విజయంపొందుననే ప్రకటన వారి చేతికి అందినది. వాస్తవానికి ఈ ప్రకటన ఎన్నో రోజులకు ముందుగానే ప్రచురించ బడింది. ఆ తరువాత కూడ ప్రచురించమని ఆదేశించడం జరిగింది. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారికి ఖ్వాజా కమాలొద్దీన్ గారి భయాందోళనలు, నిర్లక్ష్యంను గూర్చి తెలియగానే హుజూర్ పుర్‌నూర్ చాలా కోపంను చూపిరి. పైగా చాలా రోజుల వరకు ఈ చిహ్నామును గూర్చిన ప్రస్తావన జరిగిన ప్రతిసారి, లేదా బయటి ప్రాంతాల నుండి విజయపు వార్తలు, నివేదికలు వచ్చిన ప్రతిసారి ఖ్వాజా గారి బలహీనతలు, లోపాలను గూర్చి దురదృష్టవ శాత్తు వినిపించేది.

వ్యాసం పట్ల గల ఆసక్తి, ప్రజల ఆకాంక్ష, విన్నపాల దృష్ట్యా ప్రభావితం చెందిన నిర్వాహక కమిటి సభ్యులు ఒక ప్రత్యే సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయమేమనగా, హజ్రత్ మిర్జా గారి వ్యాసంను పూర్తి చేయుటకు నిర్ణయిత తేదీలు కాకుండా మరొక రోజును అనగా డిసంబర్ 29వ తేదిని పెంచుటకు నిర్ణయించడం జరిగింది. ఇలా నాలుగు రోజుల సభ నిర్వహించడం జరిగింది.

హుజూర్ గారి వ్యాసం ప్రజాధారణ పొందడాన్ని శత్రువులు ఏ విధముగా జీర్ణించుకోగలరు. మౌల్వీ ముహమ్మద్ అబ్దుల్లాహ్ సాహెబ్ గారు ఈ వ్యాస ప్రాముఖ్యతను, ప్రజాధారణను తగ్గించుటకు తనకు కూడ సమయంను హెచ్చించాలని విన్నపం చేసుకొనెను. ఫలితముగా వారి కొరకు కూడ అరగంటను పెంచడం జరిగింది. కాని మరుసటి రోజు వారే స్వయముగా సభలో పాల్గొనలేక పోయారు. పైగా తన సమయాన్ని మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ ఉపన్యాసం కొరకు అంకితం చేశారు. అందుకు కారణం కూడ అందరికి అర్థమైపోయింది. కాని దేవుని వైభవం చూడండి!. ప్రజలు అధికముగా పాల్గొనలేక పోయారు, ప్రజలు సభా ప్రాంగనమునకు వచ్చి కూర్చోవడంలోనే అధిక సమయం గడిచిపోయింది. అయినా కూడ నిన్నటి వలే సభాప్రాంగనం ప్రజలతో నిండలేదు, ముహమ్మద్ హుస్సేన్ గారు వ్యాసాన్ని చదివి వినిపించుటకు ముందుకు రాలేదు. చివరికి చాలా సమయం గడిచిపోయిన తరువాత అతని కోరిక నెరవేరడం లేదని గ్రహించి తప్పని పరిస్థితులలో స్టేజిపై నిలబడి తను వ్రాసుకొని వచ్చినది చదివి వినిపించాడు. అధిక సమయం తీసుకున్నప్పటికి కూడ అతనికి సంతోషం కలుగలేదు, ప్రజలు ఎలాంటి పొగడ్తలు పొగడలేదు.

(17) డిసంబర్ 29వ తేదిన ఉదయం 9:30లకు సభ ప్రారంభం కావలసి యుండెను. డిసంబర్ చివరి రోజులు కావున విపరీతమైన

ఇమామ్ వాఖ్యము.

"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"
(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)

దుఆ ఆశించువారు : మహ్మూద్ అహ్మద్ బాబు,
అమీర్ జిల్లా మహబూబ్ నగర్ (తెలంగాణ)

చలి వేస్తుంది. ఇంత తొందరగా ప్రజలు తమ కాలకృత్యాలను తీర్చుకొని సిద్ధముగా ఉండటం ప్రక్కన బెట్టినచో సాధారణముగా పట్టణ ప్రజలు అంత త్వరగా మేల్కొవడమే సాధ్యం కాదు. చింతన గలదు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారో లేదో అనే ఆందోళన ఒకవైపు గలదు. బహుశా మొన్నటి దృశ్యం నేడు కనిపించకపోవచ్చునని ఆవేదన చెందుచుండిరి. కాని దేవుని పనులు అసాధారణమైన ఆకర్షణను, అయస్కాంతత్వ గురుత్వాకర్షణను కల్గియుంటాయి. ఆ ఆకర్షణను ఏ శక్తి కూడ అడ్డుకోలేదు. మానవుడు ఒకవేళ నిర్లక్ష్యం, అలసత్వంతో వ్యవహరించు చున్నచో దేవుడు దేవదూతల ద్వారా తన కార్యమును పూర్తి చేయును. కావున ఉదయాన్నే చలికి వణుకుతూ, దగ్గరికి దుప్పటిని కప్పుకొని దేవుని ప్రాణులు గుంపులు గుంపులుగా, ఎంతో ఉత్సాహాముగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. వారి సంఖ్యను చూసినచో 27వ తేదినాటి దృశ్యం కూడ చిన్నబోతుంది. సభకూడ ఎంతో వైభవముగా, గొప్పగా, చాలా సాంప్రదాయబద్ధముగా గౌరవంగా కొనసాగింది. చివరికి ఎంతో విజయవంతముగా, సాఫల్యములతో సభ ముగింపునకు చేరుకుంది. అలా హుజూర్ పూర్‌నూర్ గారి వ్యాసం ప్రపంచముపైనే విజయంను సాధించింది. అలా **రఫ్మి ఉనూఫిల్ అఅద** తమ విజయం, ప్రత్యేకత, సాఫల్యత, వైభవం, వాస్తవం వంటి నాణాన్ని కూర్చొబెట్టి విజ్ఞాన ప్రపంచంలో స్థిరస్థాయిగా నిలిచిపోయే చిహ్నముగా మార్చి భూమ్యాకాశములపై సూర్యచంద్రుల వలే ప్రకాశింపసాగెను. మిత్రులే గాకుండా, శత్రువులు కూడ పొగడ్తలతో ముంచెత్తకుండా ఉండలేక పోయారు. తమవారు, పరులు, ప్రజలు, నిర్వాహకులు, మొత్తానికి అన్ని రంగాలకు చెందిన వ్యక్తులందరు ఈ వ్యాసాన్ని గూర్చియే చర్చించడం ప్రారంభించారు. ప్రజల నోటిలో నానుడిగా సత్యం మారింది. వార్త పత్రికలు ఉపోద్ఘాతాలను వ్రాసారు. ఈ సత్యాన్ని అంగీకరిస్తూ, ఆమోదించడం జరిగింది. నిర్వాహణ కమిటి వారు తమ వైపు నుండి ఈ సత్యానికి నివేదిక రూపంలో పొందుపర్చి వాస్తవాన్ని వ్యక్తపరిచారు. సత్యము కూడ ఇదే.

పౌర్ణమిచంద్రుడు కనిపించకుండా ఉండలేడు.

ఈ సత్యాన్ని తిరస్కరించడం మూర్ఖత్వమే అవుతుంది.

అదే విధముగా అల్లాహ్ తాలా కూడ తన పవిత్రమైన, ఆమోదితమైన దాసుడు సయ్యిదినా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా ముందే తెల్పిన విషయం పూర్తిగావించబడింది. దేవుని వాక్కు నెరవేరింది. ప్రపంచపు ఏ శక్తి, ఒక ప్రణాళిక, కారణాలు, సాకులు, దేవుని వాక్యములు పూర్తిగావించబడడంలో ఆటంకంగా నిలువలేదు.

(18) సర్వ ధర్మ సమ్మేళనపు నివేదిక ప్రచురించబడింది. నిర్వాహణ కమిటి సభ్యులలో అన్ని మతాలకు చెందిన ఉన్నత విద్యావంతులు, బాధ్యత గలవారు ఉన్నారు. వారి తరుపున సభ ఆధాయం, ఖర్చులు కూడ ప్రచురించబడ్డాయి. ఈ సభ కోసం వ్రాయబడిన అన్ని వ్యాసాలను, సభలో చదివి వినిపించిన వ్యాసాలన్నింటిని వారు ప్రచురించారు. ఫలితముగా ఈ ధార్మిక తగాదాలలో, పోరాట మైదానంలో అందరిని ఒకేచోట చూసి, ఆలోచించి, సత్యా అసత్యాలను నిగ్గుతెల్చుకొందురు. కాని వాస్తవమేమనగా, ఖుర్‌ఆన్ కరీం వైభము, ఇస్లాం వాస్తవము, ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యత, మరియు హ్జ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం దేవుని సాన్నిహిత్యం, ఆధరణ కల్గియున్న, అతడు నేర్పిన పలుకులనే పలకడం, అతని సత్య ప్రవక్త, సందేశహరుడనుటకు సాక్ష్యం, ఆధారం, నిదర్శం వంటివన్ని శాశ్వతముగా కొనసాగునవి. హుజూర్ పుర్‌నూర్ గారి ఈ వ్యాసమే " ఇస్లాం తత్వజ్ఞానం" పేరుతో ప్రచురించబడింది. టీచింగ్ ఆఫ్ ఇస్లాం అనే పేరుతో ఆంగ్లంలో మరియు ఇస్లాం ఉసూల్ కి ఫిలాసఫి అనే పేరుతో ఉర్దులో కూడ ప్రచురించబడింది. పీఠిక, అంశాల వారిగా వేల సంఖ్యలో గాకుండా లక్షల సంఖ్యలో ప్రచురించబడి, ప్రపంచము మొత్తంలో ఉన్నటువంటి ఆధ్యాత్మిక మాధుర్యంలు, ఆనందాలను చేకూర్చునట్లుగా మార్గదర్శకపు మార్గాలను సులువుగా చేయడం జరిగింది. కేవలం ఈ మూడు భాషలలోనే గాకుండా ప్రపంచపు అనేక భాషలలో కూడ ప్రచురించడం జరిగింది.

(19) ఆ నివేదిక ప్రచురించబడింది, దేవుని దైవత్వమే ఇందుకు నిదర్శనం. వేలాది మంది సభలో చూసిన దృశ్యాలను గూర్చి, వినికిడిని గూర్చియే నివేదికలో ప్రస్తావించబడింది. వివిధ ధర్మాలకు చెందిన ప్రతినిధులు ఆ సభ కోసం వ్రాసి, వినిపించిన వ్యాసాలను నిర్వాహణ కమిటికి అప్పగించారు. ఉన్నది ఉన్నట్లుగానే అక్షరక్షరముగా ఆ వ్యాసాలను అలాగే ప్రచురించారు. కాని ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీని ఏమనాలి?. నివేదిక ప్రచురించిన తరువాత అతడు హంగామా చేయడం ప్రారంభించాడు. నివేదికలో అతని పేరు మీద ప్రచురించబడిన వ్యాసం అతనిది కాదని ప్రచారం చేయడం మొదలు పెట్టారు. అతని తెలివి తేటలను చూడండి.

ఇలా ఆరోపణలు చేయడం వెనుక ఉన్నటు వంటి ఆంతర్యమేమిటో అందరికి తెలుసు. పోటిలో చెందిన పరాజయంను కప్పిపుచ్చుకోవడమే లక్ష్యము. వాస్తవానికి అతని ఈ చర్యలు అతని పాపాన్ని, అతని తప్పిదాలను తన చేతుల ద్వారా తానే అందరికి తెలియజేసుకున్నవాడైనాడు. ఈ విషయం నిర్వాహణ కమిటికి తెలియనిది కాదు. కావున నిర్వాహణ కమిటి సభ్యులు మౌల్వీ సాహెబ్ గారి హంగామాను నిజమైనదిగా నమ్మలేదు. ఇలా మౌల్వీ సాహెబ్ గారు తన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి బదులు తప్పిదాలను బహిర్గత పర్చుకున్నాడు. ఫలితముగా మౌల్వీ సాహెబ్ గారు ఇంకా కాలిబుడిదైనాడు. అతనికి తగిలిన గాయాలు ఇంకా తీవ్రతను పెంచాయి. ఆ గాయాలను మాన్పించు కోవడం అతని నుండి సాధ్యం కాలేదు. ఎందుకనగా ఆ గాయాలు మానవ హస్తాల ద్వారా ఏర్పడినవి కావు. ఒకవేళ మానవ హస్తాల ద్వారా ఏర్పడిన గాయాలైనచో వాటిని మాన్పించవచ్చును. వాస్తవానికి నిజముగా అతనికి ఫిర్యాదు ఉన్నచో అతడు తన అసలైన వ్యాసంను ప్రచురించి నిర్వాహణ కమిటి తప్పిదాలను బహిర్గతం చేయవలసి యుండెను.

మూర్ఖుడు జ్ఞానవంతుడినని కేకలు వేసినట్లు.

(20) స్వామి షగన్ చందర్ గారి ద్వారా అల్లాహ్ తాలా ఇంత గొప్ప నిదర్శనంను " సత్య నిదర్శం" గా బహిర్గత పర్చినాడు. సభ నిర్వాహణ సమయంలో మరియు నివేదిక ప్రచురించే వరకు కలుస్తూ ఉండేవారు. వచ్చిపోయేవారు. తరువాత వారు ఏమయ్యారు? ఎక్కడికి వెళ్ళారు అనే విషయం ఎవరికి తెలియదు. ఒక విధముగా దేవుని దైవ హస్తాలు అతనిని ఈ కార్యము కొరకే ఖాదియాన్‌కు తీసుకవచ్చినట్లు గలదు. ఆ తరువాత మళ్ళీ మొదట్లో మాయమైన విధముగా కనుమరుగైనారు.

నోట్ : హ్జ్రత్ మున్షి జలాలొద్దీన్ బలాన్వీ గారు, హ్జ్రత్ పీర్ జి సిరాజుల్ హఖ్ నుఅమాని రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్‌లు ఇరువురు మాహాత్ముల హస్తాల ద్వారా చూసి రాయబడిన హ్జ్రత్ అఖ్దస్ గారి వ్యాసంను హ్జ్రత్ మౌలానా మౌల్వీ అబ్దుల్ కరీం సియాల్కొటి గారు సభలో చదివి వినిపించారు. వారు వినిపించిన వ్యాసం నేటి వరకు నా వద్ద జాగ్రతగా గలదు. కాని అంత గొప్ప పవిత్రమైన, విలువైన న్యాసమును కాపాడు హక్కును నేను నెరవేర్చలేక పోవుచున్నందున దానిని జాతి సొత్తుగా భావించి సయ్యిదినా ఖమరుల్ అన్బియా హ్జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సల్లమహుల్లాహ్ తాలాకు అప్పగిస్తున్నాను. ఇలాంటి కర్తవ్యాల హక్కును వారే నెరవేర్చగలరు. వారే ఇందుకు అర్హులు. తద్వారా రాబోయే తరాల వారి విశ్వాసం పటిష్ట మగుటకు, వారి నమ్మకానికి బలం చేకూర్చుటకు, విజ్ఞానంలో అభివృద్ధి చెందుటకు తదుపరి కాలంలో ఏర్పాటు చేయబోవు జాతి మ్యూజియంలో ఈ సంపదను (వ్యాసంను) బధ్రపర్చబడును.

వస్సలాం, అబ్దుర్రహ్మాన్ ఖాదియాని.

# " జంగే ముఖద్దస్ "

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు డిప్టి అబ్దుల్లాహ్ ఆథమ్‌కు జరిగిన ఒక గొప్ప వాగ్వివాదము:

"జంగే ముఖద్దస్" అను పుస్తకము ముసల్మానులు మరియు క్రైస్తవుల మధ్య మే 22, 1893 నుండి జూన్ 5, 1893 వరకు అమృతసర్‌లో జరిగినటువంటి ఒక గొప్ప వాగ్వివాదముల పూర్తి యదార్థములకు మారుపేరు. ఈ వాగ్వివాదములో ముసల్మానులకు ప్రతినిధిగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు క్రైస్తవులకు ప్రతినిధిగా డిప్టి అబ్దుల్లాహ్ ఆథమ్‌లు పాల్గొన్నారు.

ముబాషిసకు గల కారణాలు: రుహాని ఖజాయిన్ సంపుటి ఒకటి మరియు మూడులో మేము పంజాబ్ మరియు భారతదేశం మొత్తంలో క్రైస్తవ మిష్నరీలు చేయుచున్న కార్యకలాపాలను గూర్చి వివరించాము. పైగా ఆసమయంలో క్రైస్తవుల మత ప్రచారం పూర్తిగా ఉత్సాహభరితముగా ఉన్నదని, వివిధ నగారాలు, గ్రామాలలో వారు తమ మిషన్స్‌ను స్థాపించారని, భారతదేశ ముసల్మానులు, ఇతర జాతులకు చెందినవారు కూడ వారి ప్రచారానికి ప్రభావితులై క్రైస్తవ ధర్మంను స్వీకరిస్తున్నారని, చివరికి కొన్ని సంవత్సరాలలోనే భారతదేశం మొత్తం క్రైస్తవుల ఆధినమవుతుందని క్రైస్తవులు భావిస్తున్న విషయాన్ని కూడ అందులో వ్రాసాము. ఈ క్రమంలోనే 1888లో పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ చార్లెస్ ఈచి సన్ గారు సీమ్లాలో క్రైస్తవ ముఖల్లిఫ్‌ల సమావేశంలో వారిని ఉద్దేశిస్తూ ఈ విధముగా ప్రసంగించారు:

"ఎంత వేగంగా భారతదేశంలో జనాభ పెరుగుదల ప్రక్రియ కొనసాగుతుందో అంతకు నాలుగు ఐదు రెట్ల వేగంగా ఈ దేశంలో క్రైస్తవ ధర్మం వ్యాపిస్తుంది. ప్రస్తుతం భారతదేశంలో క్రైస్తవుల సంఖ్య 10 లక్షలకు చేరుకుంది." ("ది మిషన్స్," రచయిత రెవరండ్ రాబర్ట్ క్లార్క్ )

అనుబంధం: రెవరెండ్ రాబర్ట్ క్లర్క్ గారు తమ పుస్తకములో " ది మిష్నరి ఆఫ్ ది.సి.ఎమ్. ఎస్ ఇన్ పంజాబ్ అండ్ సింద్" ప్రచురణ సి.ఎమ్. ఎస్ లండన్ 1904లో ఈ ముబాహిసను ద గ్రేట్ కాంట్రోవర్సిగా అనగా ఒక గొప్ప వాగ్వివాదముగా పేర్కొనడం జరిగింది. ఈ ముబాహిసాకు జంగే ముఖద్దస్ అనే నామకరణంను కూడ స్వయముగా డాక్టర్ హునరి మార్టెన్ క్లార్క్ గారే చేశారు.

అనుబంధం: అబ్దుల్లాహ్ ఆథమ్ సుమారుగా 1838వ సం॥లో అంబాలాలో జన్మించాడు. మార్చి 28, 1853లో కరాచిలో బాప్తిస్మం తీసుకున్నాడు. ఆ సమయంలోనే అతడు తన పేరు చివర ఆసమ్ అనగా పాపాత్ముడు అని జోడించుకున్నాడు. ముందుగా అంబాలా ఆ తరువాత తరన్‌తారన్ ఆ తరువాత బటాలలో తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఆ తరువాత సియాల్కొట్, అంబాలా మరియు కర్నాల్‌లో ఈ.ఏ.సి పదవిని చేపట్టారు. ఆ తరువాత ఉద్యోగ విరమన పొందిన తరువాత అమృతసర్ మిషన్‌కు తన సేవలను అంకితం చేశాడు. ఇస్లాంకు వ్యతిరేకముగా కొన్ని పుస్తకాలను కూడ వ్రాసాడు.

1851కి ముందు భారతదేశంలో క్రైస్తవులు కేవలం 91092 మంది మాత్రమే ఉన్నారు. కాని 1881 వరకు వీరి సంఖ్య 4,17,372కు చేరుకుంది. ఈ ముబాహిస జరుగుతున్న కాలంలో యూరప్ మరియు భారతదేశ మసీహ్ ప్రచారకులు, క్రైస్తవ మిష్నరీలు పంజాబ్‌లోని కొన్ని పదుల సంఖ్యల నగరాలలో, గ్రామాలలో ప్రజలను క్రైస్తవ ధర్మం వైపు ఆహ్వానిస్తున్నారు. ఇస్లాం ధర్మంమును పూర్తిగా నామరూపాలు లేకుండా చేయుటకు దజ్జాల్ శక్తులు తమ కార్యకలాపాలన్నింటిలో నిమగ్నమై పోయాయి. మరోవైపు ఇస్లాం ధర్మపు ఉలమాలు స్వప్నాలను చూస్తూ కూర్చున్నారు. అన్నిటి కంటే ముందుగా చర్చ్ మిష్నరి సొసైటీ వారు 1799 నుండి ప్రచార కార్యక్రమాలను ప్రారంభించారు. కాని ఆ సమయంలో అనేక మిష్నరీ సొసైటీలు పని చేస్తుండెను. వాటి అన్నింటికి ప్రధాన కార్యాలయాలు ఇంగ్లాండ్, జర్మనీ, అమెరికా వంటి దేశాలలో గలవు. 1901 నాటి మిష్నరీ సొసైటీల సంఖ్య 37కు చేరుకుంది. ఈ సొసైటీలతో ఎలాంటి అనుబంధాలు లేకుండా ఒక పెద్ద సంఖ్యలో కూడ మిష్నరీలు తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. మధ్య ఆసియాలో క్రైస్తవధర్మ ప్రచారానికి మిష్నరీలు పనిచేయుటకు పంజాబ్ రాష్ట్రాన్ని కేంద్రముగా భావించేవారు. అందుకే పంజాబ్‌లోని 13 మహా నగరాలలో వారి పెద్ద పెద్ద మిషన్స్‌ను స్థాపించారు. వాటిలో ఒక మిషన్ అమృతసర్‌లో కూడ స్థాపించడం జరిగింది. ఈ మిషన్‌ను చర్చి మిషన్ సొసైటీ వారు 1852లో స్థాపించారు. అదే విధముగా అమృతసర్ జిల్లాలోని జిండియాలాలో కూడ 1854లో క్రైస్తవులు మిషన్‌కు శంకుస్థాపన చేశారు. కాని డాక్టర్ హునెరి మార్టన్ క్లార్క్ జిల్లా అమృతసర్‌లోని ఎం.డి.సి. ఎం. మరియు ఎం.ఆర్.ఏ.ఎస్. సి. ఎమ్.ఎస్ కి మెడికల్ మిష్నరీ ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టుచున్న సమయంలో వారు 1882లో అమృతసర్ మెడికల్ మిషన్ యొక్క ఒక శాఖను జిండియాల్‌లో కూడ ప్రారంభించారు. అది క్రైస్తవ ధర్మ వ్యాప్తికి ఒక నూతన మార్గముగా వెలిసింది. క్రైస్తవ ప్రచారకులు అన్ని చోట్ల ప్రసంగాలు చేసేవారు. జిండియాల ముసల్మానులలో ఒకరైన మియాం ముహమ్మద్ భక్ష్ గారు పొందాలో బడి పంతులుగా పని చేసేవారు. వారికి కొద్ది పాటి విజ్ఞానమే ఉన్నప్పటికి కూడ వారు క్రైస్తవులను ఎదురించుటకు ముందుకు వచ్చారు. వారు ఇతర ముసల్మాను సోదరులకు కూడ క్రైస్తవులకు ఎదురు ప్రశ్నలు ఏ విధముగా వేయాలి అనే విషయాన్ని నేర్పించారు. అప్పుడు జిండియాలాలోని ముసల్మానులకు మరియు క్రైస్తవ ప్రచారకుల మధ్య చర్చలు ప్రారంభ మయ్యాయి. చివరికి జిండియాలాలోని క్రైస్తవ ప్రచార కర్తలు డాక్టర్ క్లార్క్‌కు గారికి జిండియాలాలోని ముసల్మానుల చర్చలను గూర్చి తెలియజేసారు. అందుకు డాక్టర్ క్లార్క్ గారు జిండియాలాలోని క్రైస్తవుల తరుపున జిండియాలా ముసల్మానులకు ఒక లేఖ వ్రాసారు. ఆ లేఖను డాక్టర్ క్లార్క్‌గారు ఈ విధముగా వ్రాసారు:

"స్వయముగా మీరు లేదా మీ మతపెద్దలతో చర్చించుకొని ఒక సమయాన్ని కేటాయించండి. ఆపై మీకు నమ్మకం ఉన్నటువంటి ఒక మహాత్ముడిని నిర్ణయిత సమయానికి ఆహ్వానించుకోండి. మేము కూడ నిర్ణయిత సమయానికి మా నుండి కూడ ఒకరిని హాజరు పరుస్తాము. ఫలితముగా జల్సాలోనే వాస్తవం ఏమిటి? అనే విషయం స్పష్టముగా తెలిపోతుంది."

మరల ఇలా వ్రాసిరి:

"ఒకవేళ ముసల్మానులు ఇలాంటి ముబాహిసాలో పాల్గొనక పోయినచో ఇకపై ఎన్నడు కూడ మా కార్యక్రమాలకు అడ్డు తగల కూడదు, మేము ప్రచారం చేసుకుంటున్న సమయంలో లేదా మరేదైన కార్యక్రమమును నిర్వహించుకుంటున్న సమయంలో నిష్ప్రయోజమైన, నిరాధారమైన మాటలు మాట్లాడకుండా మౌనంగా ఉండడం ఉత్తమం". (హుజ్జతుల్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 60).

ఈ లేఖ మియాం ముహమ్మద్ భక్ష్ గారికి ఏప్రిల్ 11, 1893లో అందినది. వారు ఈ లేఖతో పాటు తమ వైపు నుండి ఒక లేఖను వ్రాసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిధికి పంపించినారు. వారు తమ ఉత్తరంలో హుజూర్ గారిని ఈ విధముగా విన్నవించు కున్నారు.

"జిండియాల ముసల్మానులు చాలా బలహీనులు. పైగా నిస్సహాయులు. అందుకే మీ సన్నిదిలో నేను చేయు విన్నపమేమనగా, మీరు దేవుని కొరకు జిండియాలా ముసల్మానులకు సహాయంను అందించండి. లేనిచో ముసల్మానులపై మచ్చపడుతుంది." (హుజ్జతుల్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 59).

ఈ ఉత్తరం అందిన సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలా సంతోషించారు. మియాం ముహమ్మద్ భక్ష్‌గారికి అందుకు అనుకూలమైన సమాధానమివ్వడమే గాకుండా, ఏప్రిల్ 13, 1893న జిండియాలా క్రైస్తవులనుద్దేశిస్తూ స్వయముగా డాక్టర్ హున్రి మార్టెన్ క్లార్క్‌కు మరొక ఉత్తరం వ్రాసారు. అందులో హుజూర్ (అ) మియాం ముహమ్మద్ భక్ష్‌గారికి ముబాహిసకు ఆహ్వానించిన విషయమును ప్రస్తావించుతూ ఇలా వ్రాసారు:

"జిండియాలా ముసల్మానులపై మాకు కొన్ని హక్కులు గలవు. దయా ప్రపూర్ణుడు, కరుణామయుడైన అల్లాహ్ ఇలాంటి కార్యాలను చక్కదిద్దుటకే నన్ను పంపినాడు. కావున ఇలాంటి సమయంలో మౌనం వహించినచో అది చాలా పెద్ద పాపమగును. అందుకే నేను మీకు తెల్పునదేమనగా అట్టి ముబాహిస కొరకు నేను రావడానికి సిద్ధముగానే ఉన్నాను." (హుజ్జతుల్ ఇస్లాం, రుహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 61)

మరల హుజూర్ (అ) ఈ విధముగా వ్రాసినారు:

"ఈ వాగ్వివాదము సజీవధర్మము, మృతధర్మమును తేటతెల్లము చేయును. పైగా ఏ ఆధ్యాత్మిక సంకేతాల గూర్చి ఆ ధర్మము, ఆ ధర్మ గ్రంథము వాగ్దానాలు చేసినాయో అవి నేటికి వాటిలో ఉన్నాయా? లేవా? అని చూడబడుతుంది. " (హుజ్జతుల్ ఇస్లాం, రుహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 62,63)

ఈ విషయాన్ని ఈ విధముగా తెలియజేయవలసి ఉంటుంది:

" ఒక పరిపూర్ణ ముసల్మానుడగుటకు ఖుర్‌ఆన్‌లో ఉన్నటు వంటి బోధనలు మరియు సంకేతాలను ముసల్మానులలో ఒక వ్యక్తి తన ఉనికిద్వారా నిరూపించాలి. అలా నిరూపించని వ్యక్తి మోసగాడగును కాని ముసల్మానుడు అనబడడు. మరియు అదే విధముగా ఇంజీల్‌లో ఉన్నటువంటి బోధనలు, సంకేతాలను క్రైస్తవులలో ఒక వ్యక్తి తన ఉనికి ద్వారా నిరూపించాలి. లేనిచో అతడు మోసగాడనబడును గాని క్రైస్తవుడు అనబడడు." (హుజ్జతుల్ ఇస్లాం, రుహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 62)

ఇందుకు సమాధానముగా జిండియాల్ క్రైస్తవుల తరుపున ఏప్రిల్ 18, 1893న డాక్టర్ మార్టన్ క్లర్క్ ఈ విధముగా లేఖ వ్రాసెను.

'' మా నవాలు జిండియాలాలో ఉన్నటువంటి ముహమ్మదీయులతో గాని మీతో గాదు. మేము మీ ఆహ్వానాన్ని స్వీకరించలేక పోవుచున్నాము. వారి వైపు మేము లేఖ వ్రాసాము, వారి సమాధానం కోసం మేము ఎదురుచూస్తున్నాము..... ఒకవేళ వారు మిమ్ములను తమ ప్రతినిధిగా ఎన్నుకొని ఈ వాగ్వివాదము కొరకు పంపినచో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మేము ఆనందిస్తాము." (హుజ్జతుల్ ఇస్లాం, రుహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 64).

ఏప్రిల్ 23, 1893న పై ఉత్తరానికి సమాధానమునిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్రైస్తవ ఫాద్రీలకు ఈ విధముగా వ్రాసారు: నేను నా కొంత మంది మిత్రులను నా రాయబారులుగా ఎన్నుకోని మీ వద్దకు పంపుచున్నాను. ఈ పవిత్ర యుద్ధము కొరకు మీరు నాకు అనుమతిస్తున్నారని నేను ఆశిస్తున్నాను. మీరు జిండియాలా ముసల్మానులకు మొదటి సారిగా వ్రాసిన ఉత్తరము నాకు అందినది. అందులో మాతో పోటి పడుటకు ఎవరైనా ఉన్నారా? అనే పంక్తులను చదివాను. అప్పుడు నా మనస్సు నేనున్నాను అని నాకు సమాధాన మిచ్చింది. నా ద్వారా అల్లాహ్ తాలా ముసల్మానులకు విజయమును ప్రసాదించును. సత్యాన్ని బహిర్గతం చేయును. నాకు తెలిసిన సత్యాన్ని, మా మధ్యలో సూర్యుడిని ప్రకాశింపజేసినట్టి దైవం ఇకపై తెర చాటున ఉండాలని భావించడం లేదు. అతడు ప్రజ్వరిల్లే కాంతులతో బహిర్గతం కావడంను నేను చూస్తున్నాను. హృదయాలపై తన ముద్రను వేసుకొనును. మాపై వైపు తీసుకొని వచ్చును."

మరల హుజూర్ (అ) ఇట్లు వ్రాసిరి:

"జిండియాలలో పేరు గాంచిన ధార్మిక పండితుడు లేడనే విషయం మీకు కూడ తెలుసు. మీరు ప్రజలతో వాగ్వివాదములు చేసుకుంటూ తిరుగుతుండడం మీకు గౌరవం కాదు. నీ గురించి మీకు తెలియనిది లేదు. మీ లాంటి వారితో పోటి పడుటకే ....... గత 10 సంవత్సరాలుగా ఈ మైదానంలో నిలిచి ఉన్నాను. ఈ మైదానంలో ఒక సిపాయిగా భావించుటకు జిండియాలలో ఒక వ్యక్తి కూడ లేడనే విషయం నాకు కూడ తెలుసు. " (హుజ్జతుల్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 65).

మరల హుజూర్ (అ) ఈ విధముగా కూడ హితబోధ చేశారు:

"ఈ వాగ్వివాదము కేవలం భూమండలంపైనే ప్రాచుర్యం పొందకూడదు. ఆకాశంపై కూడ ప్రాచుర్యం పొందవలెను. పోటి కూడ కేవలం ఆధ్యాత్మిక జీవనం, ఆకాశ ఆమోదితాలు, ఉజ్వలమైన భవిత ఏ ధర్మములో గలదో అనే అంశాలపైనే సాగును. నేను మరియు నా వారు తమతమ గ్రంథాల ప్రభావితాలను తమ తమ ఉనికిల ద్వారా నిరూపిస్తాము." (హుజ్జతుల్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 66).

హుజూర్ (అ) ప్రతినిధుల బృందము ఈ ఉత్తరమును తీసుకొని అమృతసర్‌కు చేరుకున్నారు. డాక్టర్ హున్రి మార్టన్ క్లర్క్‌తో సంభాషణలు కొనసాగాయి. వాగ్వివాదముల కొరకు నిబంధనలు నిర్ణయించబడ్డాయి. ఆ తరువాత ఏప్రిల్ 24, 1893న డాక్టర్ క్లార్క్ హుజూర్ (అ) గారికి ఒక లేఖ వ్రాసిరి:

"ముసల్మానులకు ప్రాతినిధ్యం వహిస్తూ మీరు నన్ను వాగ్వివాదమునకు ఆహ్వానించినందుకు నేను ఎంతో సంతోషముగా ఆ ఆహ్వానాన్ని స్వీకరిస్తున్నాను. మీ రాయబారులు మీ వైపు నుండి ముబాహిస మరియు కొన్ని నిబంధనలను నిర్ణయించారు...... ఆ నిబంధనలను మీరు అంగీకరిస్తున్నారా? లేదా? తెలియపర్చగలరు." (హుజ్జతుల్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 65).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏప్రిల్ 25, 1893న ఫాద్రి డాక్టర్ క్లార్క్‌కు సమాధానమిస్తూ ఈ విధముగా లేఖ వ్రాసారు:

"మీరు మరియు నా మిత్రులు కలసి సంతకాలు చేసిన ఆ నిబంధనలన్నింటిని నేను అంగీకరిస్తున్నాను." (హుజ్జతుల్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 69).

అనుమతినిస్తూ హుజూర్ (అ) ఈ విషయాన్ని కూడ వ్రాసారు: ఈ రెండు ధర్మాలలో ఏది సత్యమైనది, ఏది అసత్యమైనదో నిగ్గుతేల్చుటకు ముబాహిస జరిగిన ఆరు రోజుల తరువాత ఏడవ రోజు ఒక ఆధ్యాత్మిక సవాలు విసురుకోవడం తప్పక జరగాలి. ఆపై ఇరుపక్షాల వారు ఈ విధముగా దుఆలు చేయాలి.

" ఉదాహరణకు క్రైస్తవులు ఈ విధముగా దుఆ చేయాలి. నేను విశ్వసించినటు వంటి ఈసా మసీహ్ నాసరియే దేవుడు. మరియు

ఖుర్‌ఆన్ మానవుని కల్పితము. దైవ గ్రంథము కాదు. ఒకవేళ నేను నా వాగ్దానంలో సత్యుడిని కానిచో ఒక సంవత్సర సమయంలో నా వినాశనం బహిర్గతమవ్వు ఒక భయంకర శిక్ష బహిర్గతమవును గాకా!. అదే విధముగా ఈ భవదీయుడు కూడ దుఆ చేయును. అనగా ఓ సంపూర్ణ, మహత్యము కల్గిన దైవమా! ఈసా మసీహ్ నాసిరి వాస్తవానికి నీ యొక్క పవిత్రుడైన దాసుడు, నీ ప్రవక్తయని, దేవుడు కాదనే విషయం నాకు తెలుసు. మరియు పవిత్ర ఖుర్‌ఆన్ నీ గ్రంథము. మరియు ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం నీ ప్రియమైన, మహోన్నతుడైన సందేశహరుడు. ఒకవేళ నేను నా నమ్మకంలో అసత్యుడినైనచో నీవు నాపై ఒక సంవత్సర సమయంలో నా వినాశనం బహిర్గతమవ్వునట్టి ఒక భయంకర శిక్షను బహిర్గతం చెయ్యి. మరియు ఓ దైవమా! ఒక సంవత్సర సమయంలో శత్రువులు ఓడిపోవుటకు నీ నుండి నాకు నీ సహాయ సహకారములు అందకపోయినచో అదే నా వినాశనమునకు సరిపడును." (హుజ్జతుల్ ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 6, పుట 70).

ఆకాశ సంకేతములు ప్రదర్శించుటకు ఆహ్వానం:

దీని తరువాత హుజూర్ (అ) ఈ క్రింది శీర్షికతో ఒక ప్రకటనను ప్రచురించారు.

"డాక్టర్ ఫాద్రి క్లార్క్ గారి పవిత్ర యుద్ధం మరియు వారి ప్రత్యర్థికై ప్రకటన" ఈ ప్రకటనలో సంక్షిప్తముగా వాగ్వివాదములు చేయుటకు అంగీకరించబడిన నిబంధనలను పేర్కొనడం జరిగింది. ఆ తరువాత వాగ్వివాధము తరువాత ముబాహిలా కొరకు అహ్వానించడం జరిగింది.

ముబాహిలాను గూర్చి హుజూర్ (అ) ఇలా పేర్కొనిరి:

"ఇరు పక్షాల వారు తమధర్మ నిదర్శనం కొరకు ఆకాశ సంకేతాలను కోరుకున్నచో సరిపోతుంది. పైగా ఈ సంకేతాలు బహిర్గతం కావడం కోసం ఒక సంవత్సరకాలంను నిర్ణయించుకున్నచో సరిపోతుంది. ఆ తరువాత మానవ శక్తులకు అతీతమైన ఆ ఆకాశ సంకేతాలు ఏ పక్షం వారికి అనుకూలముగా బహిర్గతమవునో అట్టి సంకేతమును ఎదుర్కొను శక్తి లేని ప్రతిపక్షం వారు విజయం పొందిన పక్షం వారి ధర్మమును స్వీకరించవలెను. అల్లాహ్ తాలా తన ఆకాశ సంకేతము ద్వారా విజయం చేకూర్చిన ధర్మమును స్వీకరించకుండా తిరస్కరించినచో అలా తిరస్కరించు వర్గము వారు విజయము సాధించిన వర్గము వారికి తమ సగం ఆస్తిని సత్యధర్మానికి అంకితం చేయవలసి యుండును. " (హుజ్జతుల్ ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 6, పుట 70).

మరల ఇట్లనిరి. " ఒకవేళ ఒక సంవత్సర కాలములో ఇరుపక్షాల వారి నుండి ఎలాంటి ఆకాశ సంకేతాలు బహిర్గతం కానిచో లేదా ఇరుపక్షాల నుండి వెలువడినచో అట్టి పరిస్థితులలో కూడ ఈ భవదీయుడు తనను ఓడినవాడిగానే భావించుకొనును. పైన తెల్పిన శిక్షకు అర్హుడగును. ఎందుకనగా నేను దేవుని వైపు నుండి అవతరించబడ్డాను. పైగా విజయం సాధించుననే శుభవార్తను పొందాను. కావున ఏ క్రైస్తవుడైన నాతో పోటిపడుచూ ఆకాశ సంకేతాలను చూపించినచో, లేదా నేను ఒక సంవత్సర సమయంలో చూపలేకున్నచో నేను అసత్యవంతుడనని భావించగలరు. .... నా సత్యతకు అనివార్యమేమనగా, ముబాహిలా తరువాత ఒక సంవత్సర సమయంలో నా పక్షమున ఆకాశ సంకేతాలు బహిర్గతం కావలెను. ఒకవేళ సంకేతాలు బహిర్గతం కానిచో నేను దేవుని నుండి అవతరించిన వాడిని కాను. అలాంటప్పుడు నేను పైన తెల్పిన శిక్షకే గాకుండా మరణ శిక్షకు కూడ అర్హుడనగుదును." (హుజ్జతుల్ ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 6, పుట 49).

హుజూర్ (అ) సంకేత ప్రదదర్శన మరియు ముబాహిలాలను గూర్చి ముబాహిస జరుగుచున్న సమయంలో పదే పదే గుర్తు చేశారు. కాని వారిలో ఏ ఒక్కరు కూడ ఈ ఆధ్యాత్మిక పోటిలో పాల్గొన లేదు. పైగా అబ్దుల్లాహ్ ఆథమ్ ఒక లేఖలో ఎంతో స్పష్టముగా ఇలా వ్రాసాడు.

"పురాతన బోధనల కోసం ఆధునిక అధ్బుతాలను ప్రదర్శించ వలసిన అవసరం ఉన్నదనే విషయమును మేము ఏకీభవించడం లేదు. ఈ కారణం చేతనే అద్భుతాల ఆవశ్యకతను గాని, సామర్థ్యములను గాని మా ధర్మములో లేవు.... కాని మీరు ఏమైన అద్భుతాన్ని ప్రదర్శింప జేస్తున్నచో మేము దానిని చూడకుండా కళ్ళు మూసుకోము. అద్భుతాల ద్వారా మీరు మీ తప్పిదాలను సాధ్యమైనంత వరకు చక్కదిద్దుకోవాలని ప్రయత్నిస్తున్నచో దానిని మీ కర్తవ్యముగా భావించెదము." (హుజ్జతుల్ ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 6, పుట 52).

హుజూర్ (అ) సంకేతమును చూసిన తరువాత నిరభ్యంతరముగా ముసల్మానులు కావాలనే నిబంధనను విధించిరి. ఆ నిబంధనను మిష్టర్ అబ్దుల్లాహ్ ఆథమ్ గారు తమ ఉత్తరం మే9, 1893నాటి లేఖ ద్వారా అంగీకరిస్తూ ఇలా వ్రాసెను.

"ఒకవేళ ఈ గౌరవనీయుడు లేదా మరెవరైన గాని ఏ రూపంలోనైన అనగా అద్భుతమును ప్రదర్శించుట ద్వారాగాని, నిశ్చయమైన ఆధారాలతో గాని, వివేకాత్మకంగా గాని, ఖుర్‌ఆన్ బోధనలు దైవ లక్షణాలకు అనుగుణ ముగా ఉన్నట్లు నిరూపించినచో నేను ఇస్లాంను స్వీకరిస్తానని అంగీకరి స్తున్నాను. " (సచ్చాయికా ఇజహార్, రూహానీ ఖజాయిన్ 6, పుట 80).

ముబాహిస యొక్క నిబంధనలు నిర్ణయించబడ్డాయి. జిండియాలా ముసల్మానులు కూడ తమ సమ్మతిని తెల్పినారు. కాని డాక్టర్ క్లార్క్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చర్చలు జరుపుటకు అనుమతింప జేసుకోవడం ఫాద్రి అబ్దుల్లాహ్ ఆథమ్ మరియు ఇతర ఫాద్రీలకు నచ్చలేదు. కావున షేక్ నూర్ అహ్మద్, రియాజే హింద్ ప్రెస్ అమృతసర్ యజమాని గారు "నూర్ అహ్మద్ " అనే సంచికలోని 22వ పేజిలో ఈ విధముగా వ్రాసారు. వారు మరియు మిష్నరి ఖుత్బొద్దీన్ గార్లు, ఫాద్రి ఇమాదొద్దీన్ గారి వద్దకు ఈ విషయం తెలుసుకొనుటకు చేరుకొనిరి. "క్రైస్తవుల తరుపున ఆ చర్చలలో ఏ ఫాద్రి పాల్గొంటున్నాడు? హజ్రత్ మిర్జా సాహెబ్ గారితో ఉత్తర ప్రత్యుత్తరముల పరంపరను కొనసాగించిన దెవరు?. ఆ చర్చోప చర్చలలో ఒక చర్చకుడిగా మీరే వెళ్ళుచున్నారా? అని ప్రశ్నించగా, అందుకు ఫాద్రి ఇమాదొద్దీన్ ఇలాంటి చర్చలను నేను వ్యర్థమని భావిస్తున్నానని సమాధానమిచ్చెను. అందుకు నేను జిండియాలాలో జరిగిన సంఘటణల గూర్చి తెలియజేయగా హెన్రి మార్టన్ క్లర్క్ ఒక వెదవా అని అనెను. "

వాగ్వివాదములకు నిబంధనలను నిర్ణయించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ అనుచరుల బృందాన్ని అమృతసర్‌కు పంపినప్పుడు నూర్ అహ్మద్ గారే రైల్వే స్టేషన్ నుండియే వీరిని మార్టన్ క్లార్క్ భవనం వరకు తీసుకువెళ్ళారు. అప్పుడు డాక్టర్ క్లర్క్ గారు తన సేవకుడిని వరండాలో కుర్చీలు వేయమని ఆదేశించి స్వయముగా మరోక మార్గము గుండా సమీపంలో ఉన్నటు వంటి అబ్దుల్లాహ్ ఆథమ్ భవనమునకు వెళ్ళిరి. ఇంతలోనే మియాఁ ముహమ్మద్ భక్ష్ పాందా గారు కూడ జిండియాలా నుండి చేరుకొనిరి. డాక్టర్ క్లార్క్ గారు ఆథమ్‌తో ఇలా అనిరి.

" ఖాదియాన్ నుండి కొందరు వ్యక్తులు చర్చోపచర్చలకు నిబంధనలను, తేదీని నిర్ణయించుటకు వచ్చారు. మీరు వచ్చి నిబంధనలు మరియు తేదిని నిర్ణయించండి. ఆథమ్ గారు తన చేతులతో

చెవులను దులుపుకుంటూ ఇలా అన్నారు. డాక్టర్ గారు వంద మంది ఇతర మౌల్వీలైన ఎలాంటి సమస్య ఉండేది కాదు. వెళ్ళి మీరు ఆ గొర్రెల మందలో చెయ్యి ఎందుకు పెట్టారు. మిర్జా ఖాదియానితో పోటి పడడం, అతనిని అధీనపర్చుకోవడం అంతసులువు విషయం కాదు. నీవే ఈ గొడవకు శ్రీకారం చుట్టావు. కావున నీవే ఏదో ఒక విధముగా చక్కబెట్టుకో. నేను అస్సలు వెళ్ళను, ఈ చర్చలో పాల్గొనను. అందుకు డాక్టర్ గారు ఆథమ్‌తో క్రైస్తవ జాతికి నీవే వస్తాదువు. నీవే ఈ కార్యాన్ని ఎంతో కట్టుదిట్టముగా చక్కదిద్దగలవు, నీపై ఉన్న నమ్మకంతోనే నేను ఇందుకు అంగీకరించాను, అలాంటిది నీవే దీనిని తిరస్కరిస్తున్నావా?. నీవు తప్పకుండా ఇందులో పాల్గొనాలి. అని వేడుకొనెను. ముప్పావు గంట నచ్చజెప్పి ఆ తరువాత అతనికి ధైర్యాన్ని కల్పించి డాక్టర్ గారు ఆథమ్‌ను తన వెంట తీసుకొచ్చారు. ఈ సంభాషన గూర్చి అబ్దుల్లాహ్ ఆథమ్ గారి ముస్లిం పనివాడి ద్వారా తరువాత తెలిసింది. ఇరువురు వచ్చి కుర్చీలపై కూర్చున్నప్పుడు ఆథమ్ గారి నోటివెంట అనుకోకుండా "అయ్యో నేను చచ్చితినే" అనే పదాలు వెలువడ్డాయి. ఆ తరువాత నిబంధనలు నిర్ణయించబడ్డాయి. (నూర్ అహ్మద్:పుట 24).

ఫాద్రి ఆథమ్ గారితో అమృతసర్ మరియు బటాలకు చెందిన మౌల్వీలందరు కలసి మీరు మిర్జా గారితో వాగ్వివాదము చేయుటకు ఎందుకు ఒప్పుకున్నారు, వారిని ఉలమాలందరు కాఫిర్ అని ప్రకటించారు. ఇతరుల ఉలమాలతో వాగ్వివాదము చేసినచో బాగుండేది కదా! విన్నవించుకోగా, చేతికి అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ డాక్టర్ క్లార్క్‌తో " మిర్జా గారితో వాగ్వి వాదము చేయడం అంత సులువు కాదని నేను ముందు నుండే చెబుతూ వస్తున్నాను. ఇప్పుడొక మంచి అవకాశము లభించింది. మిర్జా సాహెబ్‌కు సమాధానం ఇచ్చి వంపుము, ఇతర మౌల్వీలతో నిస్సందేహముగా వాగ్వివాదము చేసుకోవచ్చును. ఇందుకు ఎలాంటి సమస్య ఉండదు" అని తెలిపెను. (సంచిక నూర్ అహ్మద్, పుట 24).

అందుకు డాక్టర్ క్లార్క్ మే12, 1893న ఒక ప్రకటన ప్రచురించాడు. దానిని "నూర్ అఫ్షాం "మే12 1893నాటి సంచికలో అనుబంధముగా ప్రచురించింది. ఆ ప్రకటనను ప్రచురించడంలో గల వీరి ఉద్దేశం కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వాగ్వివాధము చేయకూడదనే అభిప్రాయమును వ్యక్తపర్చడం తప్ప మరేమి లేదు. ఈ ఉద్దేశముతోనే డాక్టర్ క్లర్క్ జిండియాలా ముసల్మానులలో హుజూర్ (అ) పట్ల అయిష్టతను ఏర్పర్చుటకు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ, మరియు ఇతర ఉలమాలు " ఇషాఅతు స్సనా"లో జారి చేసిన ఫత్వాలను గూర్చి ప్రస్తావించడం జరిగింది. అంతేగాకుండా ఇషా అతుస్సనా కొనుగోలును గూర్చి ప్రకటన చేస్తూ " కితాబు ఇషాఅతు స్సనా అన్నబవియ్యతు" ను మౌల్వీ అబూసయీద్ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ నుండి తెప్పించుకొని చూడవచ్చును. దీని ఖరీదు 8 అణాలు, లాహోర్‌లో అందుబాటులో ఉన్నాయి.

ఆ లేఖలో డాక్టర్ క్లార్క్ గారు జిండియాలా ముసల్మానుల నుద్దేశిస్తూ ఇలా పేర్కొనిరి:

"మీరు వాగ్వివాదము చేయుటకు ఎన్నుకొనబడిన మహాత్ముడిని ఒక ముహమ్మదీయుడిగా భావించుటకు కూడ కష్టమగుచుండెను. మీరు ఏ ఆలోచనలలో పడియున్నారు. పంజాబ్ మరియు భారతదేశంలో ఉన్నటు వంటి ముస్లిం ఉలమాలందరు కలసి మిర్జా గులాం అహ్మద్ ఖాదియానిని గూర్చి ప్రచురించిన ఫత్వాలను మీరు ఇంత వరకు చూడలేదా?."

మరల ఇట్లనిరి: " మీరు అజ్ఞానంలో ఉన్నారు. ఇప్పటి వరకు మీరు ఆ పుస్తకాన్ని (అనగా ఇషాఅతుస్సనా) ను చూడలేదా?. మీపై జిండియాలా ముసల్మానుల ధైర్యంపై ఆశ్చర్యమేస్తుంది. జనాజ నమాజ్‌ను చదువుటకు అర్హతలేని వారిని మీరు తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. వా! ముసల్మానులారా! వా!, మీ ఉత్తమ అభిప్రాయానికి వందనాలు! " (సచ్చాయి కా ఇజ్‌హార్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 73).

కాని జిండియాలా ముసల్మానులు మాత్రం ఆ ప్రకటనకు ఏ మాత్రం చలించలేదు. పైగా మియాఁ ముహమ్మద్ భక్ష్ గారు హజ్రత్ ఫాద్రి సాహెబ్‌గార్లకు పండ్లు కొరుక్కొను సమాధానమిచ్చిరి. ఇలా వ్రాసిరి:

" ఏ ధర్మము కూడ భేదాభిప్రాయాలు లేకుండా లేదు. క్రైస్తవ ధర్మము కూడ ఇందుకు దూరంగా లేదు. పైగా ఒక ముసల్మానుడిని, ఇస్లాం కొరకు పోరాటం చేయువారిని కాఫిర్ అని ప్రకటించునట్టి మౌల్వీలను మేము దుష్టులుగా భావిస్తాము. " (సచ్చాయి కా ఇజ్‌హార్ , సంపుటి 6, పుట 73-74)

మరోవైపు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఫాద్రీలకు ఈ విధముగా తెలియజేశారు. మీరు ప్రకటనలు, మీ వాగ్దానాలు, మీరు అంగీకరించిన నిబంధనలు మా వద్ద ఉన్నాయి. కావున మీరు తప్పకుండా వాగ్వివాదము చేయవలసి యుండును లేదా ఓటమిని అంగీకరించవలసి యుండును. ఒకవేళ మీరు ఇతర మౌల్వీలతో వాగ్వివాదములు చేయదలచు కున్నచో ముందుగా అంగీకరించిన ఒప్పందం ప్రకారం మాతో ఓడిపోయామని వార్త పత్రికలలో ప్రకటన చేయండి."

చివరికి ఫాద్రీలకు పారిపోవు మార్గం కనిపించనప్పుడు అయిష్టముగానే వారికి ముబాహిస యొక్క చేదు రసంను త్రాగవలసి వచ్చింది. ఆ ముబాహిస కూడ డాక్టర్ క్లర్క్ గారి భవనంలో ఇరుపక్షాల అంగీకారం మేరకు మే 22, 1893 నుండి జూన్ 5, 1893 వరకు కొనసాగింది.

ఈ పవిత్ర యుద్ధం సిలువను ముక్కలు ముక్కలు చేయువారి మరియు సిలువను కాపాడు వారి మధ్యన జరిగింది. ఈ యుద్ధ ప్రాంగణ మంతయు ఇస్లాం పహల్వాన్ చేతిలోనే యుండెను. ఫలితముగా సిలువ ఎంత ఘోరముగా ముక్కలు ముక్కలు చేయబడిందనగా వాటిని జోడించుటకు కూడ అవకాశం లేకుండెను. ఒకవైపు ముసల్మానులు హర్షించుచుండిరి. మరోవైపు సిలువ రక్షకులకు విషాదం మిగిలింది.

మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆధ్యాత్మిక ఆయుధం:

హదీస్ షరీఫ్‌లో మసీహ్ మౌవూద్ దజ్జాల్‌ను తన ఆయుధమైన భర్చీతో ఒకే దాడితో హతమార్చునని గలదు. మరో హదీస్‌లో వారు దానిని లుద్ ద్వారము వద్ద హతమార్చును నని కూడ వచ్చును. అరబీ భాషలోని అలద్ద పదానికి బహువచనం లుద్. అనగా పోరాటం చేయుటలో వాగ్వివాదము చేయుటలో ఆరితేరినవారు అని అర్థం. కావున ఇక్కడ తెలియునట్టి మరో విషయమేమనగా, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి అనుచరులు వాగ్వివాదముల నబడే ద్వారాల వద్ద దజ్జాల్‌ను హతమార్చేదరు. కావున ఈ భవిష్యవాణి కూడ ఎంతో వైభవముగా పూర్తి చేయబడింది.

సిలువను ముక్కలు ముక్కలు చేయునట్టి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్వివాధములు ప్రారంభమైన క్షణంలోనే ఎంతగొప్ప దాడి చేశారనగా, హుజూర్ (అ) ప్రత్యర్థి అయిన ఫాద్రి అబ్దుల్లాహ్ ఆథమ్ మరియు అతని సహాయకులు చివరి క్షణం వరకు సగం చచ్చిన మనుషుల వలే మిగిలిపోయారు. వాదాలు, వితండ వాదాలు చేశారు గాని సరైన సమాధానం ఇచ్చే స్థోమత వారికి లేకుండెను, లేదు కూడ. హుజూర్ (అ) చేసిన విజయవంతమైన ఆ దాడిని గూర్చి హుజూర్ (అ) గారే ఈవిధముగా తెలిపారు:

''ఈ వాగ్వివాదములో తెలునుకోవలసిన ముఖ్యమైన

విషయమేమనగా, మా నుండి గాని లేదా డిప్టి అబ్దుల్లాహ్ ఆథమ్ గారి నుండి గాని ప్రశ్నలు వేయబడినప్పుడు అందుకు సమాధానాలు తమవైపు నుండి గాకుండా తమ తమ ధార్మిక గ్రంథాల నుండి సరైనవని భావించినవి ఇవ్వవలెను. అదే విధముగా ప్రకటించు ప్రతి వాగ్దానము, ఆధారము కూడ పై నిబంధనను అనుసరించే ఉండవలెను. మొత్తానికి ఏ పక్షం వారు కూడ తమ ధార్మిక గ్రంథ బోధనల నుండి ప్రస్తావించు బోధనలు విజయానికి నాంది అని భావించినచో ఒక్క అడుగు కూడ బయటికి వేయకూడదు. " (జంగే ముఖద్దస్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 89).

ముబాహిసాను మొదటి నుండి చివరి వరకు పూర్తిగా చదివి వినిపించారు. ఇక్కడ తెలుసుకోవలసిన మరో విషయమేమనగా, క్రైస్తవ వాదకులు చివరి వరకు ఈ ప్రామాణికమును కొనసాగించలేక పోయారు. పైగా ఆశ్చర్యకర విషయమేమనగా వారు వాగ్దానము, ఆధారములలో గల వ్యత్యాసాన్ని కూడ గుర్తించలేక పోయారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఖుర్ఆన్ మజీద్ ద్వారానే వాగ్దానాలను ప్రకటిస్తూ, అందుకు ఆధారాలుగా ఖుర్ఆన్ మజీద్ బోధనలనే విజ్ఞతగా ప్రవేశపెట్టడం జరిగింది.

ఫాద్రిలా దాడిః

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వాగ్వివాదములు జరుగుచున్న సమయంలో సజీవ ధర్మానికి గుర్తుగా తాజా సంకేతాలు ప్రదర్శించడమనే ప్రామాణికాన్ని పదే పదే గుర్తుచేశారు. మరియు దావా చేయు పక్షం వారు ఏ గ్రంథాన్నైతే దైవ గ్రంథముగా భావించెదరో , అందులో ఒక విశ్వాసికి చెందిన గుర్తులను తమ ఉనికి ద్వారా నిరూపించి చూపాలి. అప్పుడే అతడు నిజమైన ముసల్మానుడు లేదా నిజమైన క్రైస్తవుడనబడును అని తెల్పిరి. పైగా స్వయముగా హుజూర్ (అ) ఎంతో గొప్పగా ఖుర్ఆన్ మజీద్‌లో పేర్కొనబడిన ఒక విశ్వాసి లక్షణాలను నేను నా ఉనికిలో చూపించెదనని, నిరూపించెదనని ప్రకటన చేశారు. మరియు ఒక సంవత్సరము సమయంలో ప్రత్యర్ధులు ఎన్నడు చూపించని ఒక గొప్ప సంకేతమును అల్లాహ్ తాలా కోరిన విధముగా ప్రదర్శించును.

ఫాద్రి అబ్దుల్లాహ్ ఆథమ్ ఈ సవాలును స్వీకరించుటకు కూడ వెనుకాడెను. కాని చాలా రోజులు చర్చించి, ఆలోచించి, ఒక ప్రణాళికను సిద్ధం చేసుకొని అందుకు అనుగుణముగా తమ వైపు నుండి దాడి చేసిరి. పైగా ఆ దాడి ద్వారా తమ ప్రత్యర్థి ఓటమిని అంగీకరించునని, వారు విజయ ఢంకను మ్రోగించెదరని కూడ భావించిరి. అలా వారు చేసిన దాడి ఏమిటనగా, మే 26, 1893 నాటి వాగ్వివాదములో ఫాద్రి అబ్దుల్లాహ్ ఆథమ్ ఈ విషయాన్ని వ్రాయించాడు. " క్రైస్తవులమైన మేము పూరతన బోధనల కోరకు నూతన సంకేతాలను అనివార్యమని భావించడం లేదు. పైగా మేము అందుకు తగిన సామర్థ్యం మాలో ఉందని కూడ భావించడం లేదు. ........ నూతన సంకేతాలు చూపుతామని మేము వాగ్దానాలు చేయలేము. కాని మిర్జాగారికి నూతన సంకేతాల విషయంలో పట్టు ఉన్నందున మేము కూడ వారి అద్భుతాలను చూడడానికి వెనుకంజ వేయము."

'' కావున వేము ఈ ముగ్గురు వ్యక్తులను ప్రవేశపెట్టుచున్నాము. ఈ ముగ్గురిలో ఒకరు అంధుడు, మరొకరు కుంటివాడు, మరొకరు మూగవాడు. వీరిలో సాధ్యమైనంత వరకు ఎవరెవరిని లోపరహితముగా చేయగలరో చేయవచ్చును. ఈ అద్భుతం వలన మేము చెల్లించవలసిన విధిని మేము తప్పక చెల్లించెదము. పైగా మీరు సంభాషించునట్టి దేవున్ని విశ్వసిస్తున్నారు, వాస్తవానికి అతడు సంభాషించలేడు. కావున మీరు వారిని లోపరహితముగా చేయండి, ఇందుకు ఆలస్యమెందుకు?. మీరు చెప్పినట్లే సత్యవంతుడితోనే అతడు ఉంటాడు కదా! కావున తప్పక ఉంటాడు. మీరు ఈ దైవప్రాణులపై కనికరంను చూపండి, త్వరగా చూపించండి. ఈ రోజు ఇలాంటి సంఘటన ఎదురవుననే విషయం మీకు ఈ యుద్ధ మైదానంలో విజయం చేకూరునని తెల్పినట్టి దైవం ఈ రోజు కూడ ఒక అంధుడితో పాటు ఇతర బాధితులు ప్రవేశపెట్టబడుదురని తన దైవవాణి ద్వారా ముందుగానే చెప్పి ఉండవచ్చును. కావున క్రైస్తవుల మరియు ముసల్మానుల సన్నిదిలో ఇప్పుడే మీ సవాలును మీరు పూర్తి చేసి చూపండి." (జంగే ముఖద్దస్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 150–151).

శత్రువుల ఈ దాడి సిలువను ముక్కలు చేయువారి ముందు రెండు పదుల సంఖ్యలో ఉన్నటు వంటి అనుకూల ప్రతికూల ప్రజల ఎదురుగా ఎలా ఉన్నదనగా, హజ్రత్ ముసా (అ) కు భిన్నముగా జాదుగాళ్ళు తమ కర్రలను, త్రాళ్ళను ప్రేక్షకుల ముందు పాము పరుగెత్తినట్లు కనిపించునట్లు చేసి తామే విజయం సాధించినట్లు ప్రకటన కూడ చేసిరి. ఫలితముగా దేవుని ప్రాణులు ఈ జాదూగాళ్ళ మోసానికి ప్రభావితులైనచో సత్యం వారిపై ఎక్కడ అనుమానానికి దారి తీయునో అని హజ్రత్ మూసా (అ) మనస్సులో కూడ ఆ వేళ ఆందోళన కల్గింది. అప్పుడు అల్లాహ్ తాలా వెంటనే తన చేతి కర్రను కూడ క్రిందికి విసిరివేయమని దైవవాణి ద్వారా తెలియజేసెను. ఆపై నీవే విజయాన్ని సాధించెదవు, నీవు ఆధిక్యుడవు అగుదువు అని శుభవార్తనిచ్చెను. కాని ఇక్కడ వాగ్వివాదములు వినే వారి మనస్సులో కూడ ఆందోళన కల్గింది. ఈ దాడికి ప్రతి సమాధానం ఏమి ఇవ్వగలరని వారు మనస్సులో ఆలోచించుకోసాగిరి. పైగా క్రైస్తవులు మేము చేసిన దాడికి ఫలితముగా మేమే విజేయులమగుదుమని మనస్సులో ఆనందించసాగిరి. కాని దేవుని సింహం, ముందుగానే తన సజీవ, సమర్థ దైవం నుండి ఈ యుద్ధ మైదానంలో తమకే విజయం చేకూరుననే శుభవార్తను పొందినందున నిచ్చింతగా కూర్చొని యుండిరి. హుజూర్ (అ) గారి ముఖములో ఆందోళన వంటి ఎలాంటి గుర్తులు కూడ కనిపించడం లేదు. కాని ఫాద్రిల మోసంను హబన్ మన్సూర (స్పష్టం) చేసి చూపుటకు తమ సమయం కొరకు ఆత్రుతగా ఎదురు చూడసాగిరి. అలా ఫాద్రి ఆథమ్ తన వాక్కును వ్రాయించిన తరువాత హుజూర్ (అ) గారికి సమాధానం వ్రాయించే సమయం వచ్చినది. అప్పుడు హుజూర్ (అ) ఎంతో గాంభీరతతో తమ సమాధానంను ఈ విధముగా వ్రాయించారు. ఇట్లనిరి. ఒకవేళ మీరు స్వచ్ఛమైన క్రైస్తవులైనచో ఈ విషయం తెల్పిండి. " మీ ధర్మములో హజ్రత్ ఈసా (అ) మోక్షపరుడికి లేదా దాసుడికి అనగా స్వచ్ఛమైన విశ్వాసుల కొరకు నిర్ధేశించిన చిహ్నాలు మీలో అవి ఎక్కడున్నాయి. ఉదా।। మర్కస్ సువార్త 16 అధ్యాయం 17వ వచనం ఈ విధముగా లిఖించబడి గలదు. " విశ్వసించిన ఓ జనులారా! ఈ చిహ్నాలు మీలో ఉండును...... వారు అస్వస్థులపై తమ చేతిని పెట్టినచో వారు స్వస్థులగుదురు."

" కావున నేను ఎంతో మర్యాదగా కోరునదేమనగా, ఒకవేళ నేను ఉచ్చరించిన పదాలలో ఏమైన ఉచ్చరణ లోపము, సవరణ ఉన్నచో నేను క్షమాపణలు అడుగుచున్నాను. మీరు ఈ ముగ్గురు అస్వస్థులను ప్రవేశపెట్టినారు. పైగా పై గుర్తులు ప్రత్యేకించి క్రైస్తవుల కొరకు హజ్రత్ ఈసా (అ) నిర్ణయించారు. మరల హుజూర్ (అ) ఇట్లనిరి. ఒకవేళ మీరు స్వచ్ఛమైన విశ్వాసులైనచో అందుకు నిదర్శనం మీరు ఈ అనారోగ్యులపై చేతులు పెట్టండి వారు స్వస్థత పొందెదరు. ఇప్పుడు పొరపాటును క్షమించాలి. ఒకవేళ మీరు స్వచ్ఛమైన విశ్వాసులని ప్రకటించుకున్నచో ఇప్పుడు మీరు ప్రవేశపెట్టిన

అనారోగ్యులే మీ వద్ద ఉన్నారు. మీరు చేతులను వారిపై ఆనిచ్చండి. ఒకవేళ వారు ఆరోగ్యవంతులైనచో నిశ్చయముగా మీరే స్వచ్ఛమైన విశ్వాసం గలవారని, మోక్షకులని మేము అంగీకరిస్తాము. అలా కానిచో స్వీకరించబడుటకు మరే మార్గము లేదు. ఎందుకనగా హజ్రత్ మసీహ్ ఇలా కూడ తెలిపెను. ఒకవేళ మీలో ఒక ఆవగింజంతైన విశ్వాసం ఉన్నచో మీరు పర్వతాన్ని ఇక్కడి నుండి వెళ్ళిపో అని ఆదేశించినచో అది అక్కడి నుండి వెళ్ళిపోవును. కాని నేను ఇప్పుడు పర్వతాన్ని ఇక్కడి నుండి కదిలించమని ఆదేశించను. ఎందుకనగా అది మన దగ్గరి నుండి దూరముగా ఉన్నది. కాని ఇదొక మంచి కార్యక్రమము జరుగుచున్నది. అస్వస్థత గలవారిని మీరే ప్రవేశపెట్టారు. కావున మీరే ఇప్పుడు వారిపై చేతులు పెట్టి వారికి స్వస్థత చేకూర్చగలరు. అలా కానిచో ఒక ఆవగింజంత విశ్వాసం కూడ మీలో లేనట్లేనని అర్థం."

కాని ఇక్కడ మీరు తెలుసుకోవలసిన మరొక విషయమేమనగా, ఈ విషయంలో మాపై ఎలాంటి ఆరోపణ చేయబడదు. ఎందుకనగా వైభవోపేతుడైన అల్లాహ్ ఖుర్ఆన్ గ్రంథములో మా విశ్వాసానికి దీనిని సంకేతముగా నిర్ధారించలేదు. మీరు అనారోగ్యులపై చేయి పెట్టినచో వారు స్వస్థతను పొందెదరనే విషయాన్ని ప్రత్యేకముగా విశ్వాస చిహ్నముగా నిర్ధారించలేదు. అతడు ఇలా మాత్రమే తెలిపాడు. నేను కేవలం నా ప్రీతి పాత్రతోనే మీ దుఆలను ఆమోదిస్తాను. ఒకవేళ మీరు చేయునట్టి దుఆలో ఏదేని జరుగరానిది జరుగుచున్నచో ఆమోదం పొందబడదు. అలాంటి విషయం మీకు తెలుపబడును. అంతేగాని మీకు ఈ అధికారమును ఇస్తున్నాను. మీరు మీ అధికారాన్ని మీకు నచ్చినట్లుగా ఉపయోగించుకోండి అని మాత్రం తెలుపలేదు. కాని హజ్రత్ మసీహ్ గారి ఆదేశం ద్వారా తెలియునదేమనగా, వారు అనారోగ్యముతో మరి ఇతర కారణాలతో బాధపడే వారికి స్వస్థత చేకూర్చమని తమ అనుచరులకు అధికారమును ఇచ్చినట్లు తెలుస్తుంది. ఉదా॥ మత్తయి సువార్త10వ ఆధ్యాయం 1వ వచనంలో ఈ విధముగా గలదు. ...... ఇకపై మీ బాధ్యత, పైగా మీ విశ్వాసానికి ఇదొక నిదర్శనముగా మారునదేమనగా మీరు అనారోగ్యముతో బాధ పడుచున్న వారికి స్వస్థత కల్పించి చూపాలి. లేనిచో మీలో ఒక ఆవగింజంత కూడ విశ్వాసం లేదని ఆమోదించాలి. .. అదే విధముగా హజ్రత్ మసీహ్ నేటికి సజీవంగా శాశ్వత జీవితాన్ని, స్థిరత్వమును కల్గియున్నాడని, సర్వాధికారియని, రహస్యములు తెలిసినవాడని, రాత్రింభవళ్ళు మీకు తోడుగా ఉన్నాడని మీరు కోరుకున్నది అనుగ్రహించునని మీరు కల్గియున్నటు వంటి విశ్వాసము ప్రకారం, ఈ ముగ్గురు అస్వస్థులపై మీరు చేతులు పెట్టగానే వారికి స్వస్థత కల్పించమని మీరు హజ్రత్ మసీహ్‌తో వేడుకోండి. ఫలితముగా ఇదొక చిహ్నమై మీ విశ్వాసాన్ని కాపాడుతుంది. అలాకానిచో ఒకవైపు సత్య వంతులమని ప్రకటించేవారితో క్రైస్తవులుగా చెప్పుకుంటూ ముబాహిసా చేస్తూ, మరోవైపు సత్యవంతులైన క్రైస్తవుల నిదర్శనానికి చిహ్నములను చూపమని కోరగా, మాకు అంతటి సామర్థ్యం లేదని తెలుపడం వలన మీ ధర్మం నేటి కాలంలో సజీవంగా లేదని మీకు మీరే ఒక స్పష్టమైన పట్టాను తయారు చేసుకున్న వారగుదురు. కాని అల్లాహ్ తాలా మమ్ములను స్వచ్ఛమైన విశ్వాసులుగా గుర్తించబడుటకు ఏ సంకేతాన్ని అనుగ్రహించాడో దానికి అనుగుణముగా నిదర్శనాన్ని చూపుటకు మేము సిద్ధముగా ఉన్నాము. ఒకవేళ మేము సంకేతమును చూపనిచో మీకు తోచిన విధముగా శిక్షించవచ్చును. మీకు నచ్చిన ఏ కత్తినైన మా మెడపై ఆడించవచ్చును. " ( జంగే ముఖద్దస్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 153-155).

మరల హుజూర్ (అ) ఇట్లు తెల్పిరి. స్వయముగా హజ్రత్ మసీహ్ కూడ స్వశక్తితో కూడిన చిహ్నమును చూపలేక పోయాడు. మర్కస్‌లో ఈ విధముగా వ్రాసియున్నది. " అప్పుడు ఒక బుద్ధిమంతుడు వచ్చెను. మరియు అతనితో వాగ్వివాదము చేసి, అనగా ఏ విధముగానైతే నేడు ఈ సమయంలో వాగ్వివాదము చేయబడుతుందో, అతనిని పరీక్షించుటకు ఆకాశం నుండి ఒక చిహ్నమును కోరడం జరిగింది. అప్పుడు అతడు తాను ఒక నిండు శ్వాసను తీసుకొని ఇట్లనెను. నేటి కాలపు ప్రజలు చిహ్నములను ఎందుకు కోరుచున్నారు. నేను మీతో సత్యం పలుకుచున్నాను. నేటి కాలపు వారికి ఎలాంటి చిహ్నము చూపడం జరుగదు..... మరల ఇంతకంటే మరో విచిత్రమైన సందర్భమేమనగా, మసీహ్ (అ) సిలువపై ఎక్కించబడినప్పుడు, యూదులు ఇట్లనిరి. అతడు ఇతరులను కాపాడినప్పుడు మిమ్ములను ఎందుకు కాపాడదు. ఒకవేళ నీవు ఇస్రాయీలీల రాజువే అయినచో నీవు ఈ సిలువపై నుండి క్రిందికి దిగుము. ఈ విషయంపైనే మేము నిన్ను విశ్వసించెదము. .... కాని హజ్రత్ మసీహ్ దిగి క్రిందికి రాలేకపోయాడు. (జంగే ముఖద్దస్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 155-156).

మరల ఇట్లు తెల్పిరి: ముబాహిసా నిబంధనలలో సౌకర్యంను కల్పిస్తూ,

"ఈ విషయంలో నా ప్రత్యర్థి అబ్దుల్లాహ్ ఆథమ్ గారు. కావున వారు ఒక నిజాయితి పరుడైన విశ్వాసుడిని గూర్చి ఇంజీల్‌లో పేర్కొన్న విధముగా, ఆ చిహ్నాలను తమ ఉనికి ద్వారా నిరూపించాలి. అదే విధముగా ఒక స్వచ్ఛమైన విశ్వాసుడిని గూర్చి ఖుర్ఆన్ మజీద్‌లో పేర్కొన్న చిహ్నాలను అనుసరించి నా ఉనికి ద్వారా నేను నిరూపించెదను. కాని ఇక్కడ గుర్తుంచు కోవలసిన విషయమేమనగా, ఖుర్ఆన్ కరీం మాకు అధిపత్యంను ఇవ్వలేదు. పైగా ఇలాంటి పదాల ఉచ్చరణతో మా శరీరం జలకరిస్తుంది. అతడు ఎలాంటి చిహ్నములను ప్రదర్శించునో ఆ విషయము మాకు తెలియదు. అతడే ఆరాధ్యదైవం. కావున అతడు గాకుండా మరే దైవం లేదు. ఈ పోటిలో నేనే తప్పక విజయంను సాధిస్తానని వైభవోపేతుడైన అల్లాహ్ నాకు తెల్పిన విషయం పట్ల మేము పూర్తి నమ్మకాన్ని కల్గియున్నాము. కాని అల్లాహ్ తాలా ఏ రూపంలో విజయంను చేకూర్చునో నాకు తెలియదు. కాని మానవ శక్తులకు అతీతమైన చిహ్నము ప్రదర్శించడం ఇక్కడ ముఖ్య లక్ష్యం." (జంగే ముఖద్దస్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 157).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ సమాధానం వ్రాయించు చుండగానే ఫాద్రీలు ఆ ముగ్గురు రోగస్థులను సమావేశం నుండి ఎంత త్వరగా అంటే వారిని భూమియే మింగినట్లుగా అక్కడి నుండి పంపించారు. అలా ఫాద్రీలు ఎంచుకున్న ఈ మాయతోకూడిన మార్గం తేట తెల్లమైనది. శాశ్వతముగా వారి నుదుటిపై అపఖ్యాతి మచ్చ పడింది. దేవుని పహల్వాన్, సిలువను ముక్కలు చేయువీరుడి విజయ ధంకా మ్రోగింది.

### చిహ్నము:

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిహ్నము ప్రదర్శించమని అల్లాహ్ సన్నిదిలో వేడుకున్న విన్నపాలు చివరికి ఆమోదించబడినవి. ఆ తరువాత అల్లాహ్ తాలా శత్రువులను గూర్చి హుజూర్ (అ) గారికి ఇచ్చిన చిహ్నమును గూర్చి అందించిన శుభవార్త ఈ సంపుటిలోని 291మరియు 292లో పొందుపర్చడం జరిగింది.

మొత్తానికి దజ్జాల్ వర్గీయులకు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు మధ్య జరిగిన ఈ పవిత్ర యుద్ధము క్రైస్తవ సిద్ధాంతాన్ని నామరూపాలు లేకుండా చేసింది. ఆధారాలు, నిదర్శనాల రీత్య దజ్జాల్ శాశ్వతముగా హత్య చేయబడింది.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యనిదర్శనం- శత్రువుల వినాశన కోణంలో

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకము హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22 నుండి సేకరించిన వ్యాసం.

మున్షి ఇలాహీ బక్ష్ అకౌంటెంట్ లాహోర్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులలో ఒకరు. వినయం, విధేయతలో చాలా ఉన్నత స్థాయిని గలవారు. సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1889లో బైఅత్ పరంపర ద్వారా జమాఅత్‌ను ప్రారంభించి, తమ అనుచరులను బైఅత్ పరంపరలో చేరమని సూచించినప్పుడు ఊహించని విధముగా ఇలాహి భక్ష్ ఎదురు తిరిగెను. ఖాదియాన్ చేరుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అగౌరవ పద్ధతిలో తన స్వప్నాలను, వాణులను వినిపించడం ప్రారంభించెను. అంతేగాకుండా నేను మీతో "నేను మీ బైఅత్ ఎందుకు చెయ్యాలి?, మీరే నా బైఅత్ చేయండి" అని అన్నట్లు తన ఒక స్వప్నమును వినిపించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ పూర్వ మిత్రుడిని వినాశనం నుండి రక్షించుటకు అత్యంత వైభవోపేతమైన రచన "జరూరతుల్ ఇమాం" ను రచించారు. ఆ పుస్తకములో వారిని అన్ని విధాలుగా నచ్చజెప్పుటకు ప్రయత్నించడం జరిగింది. అంతేగాకా హుజూర్(స) బైఅత్ మరియు దైవవాణి వాస్తవికతను గూర్చి కూడ ఎంతో వివరణాత్మకముగా అమోదయోగ్యముగా చర్చించారు. ఆ పుస్తకము నుండి కొన్ని విలువైన ఉపదేశాలు ఇక్కడ పేర్కొనడం జరుగుతుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలాహి భక్ష్‌గారికి ఇలా తెల్పినారు:

ప్రియ నేస్తమా! మేము స్వచ్ఛతల, వాస్తవాల మరియు ఆకాశ శుభముల ఆకలి దప్పికలతో ఉన్నవారము. కావున మమ్ము ఎవరైన తన శిష్యుడిగా చేర్చుకొనుటకు సిద్ధముగా ఉన్నచో వారు బైఅత్ యొక్క అంతర్యమును మరియు దాని తత్వమును దృష్టియందుంచుకొని ఈ క్రయ విక్రయాల పరంపరను మా నుండి కూడ చేయవచ్చును. ఒకవేళ మాకు అనుగ్రహించబడని స్వచ్ఛతలు, వాస్తవాలు మరియు ఆకాశ శుభములు వారికి అనుగ్రహించ బడుచున్నచో లేదా మాపై తెరువ బడిని ఖుర్ఆన్ బోధనలు వారిపై తెరువబడుచున్నచో బిస్మిల్లాహ్ అట్టి మహాత్ముడు మమ్ము తన శిష్యుడిగా, విధేయుడిగా స్వీకరించగలరు. ఆపై ఆ ఆధ్యాత్మిక స్వచ్ఛతలను, ఖుర్ఆన్ వాస్తవాలను మరియు ఆకాశ శుభములను మాకు అనుగ్రహించవలెను. నేను ఎక్కువగా బాధ పెట్టదలచలేదు. దైవవాణులు పొందు మా మిత్రులు ఒక జల్సాను నిర్వహించి అందులో ఇఖ్లాస్ అధ్యాయపు వాస్తవికతలను, స్వచ్ఛతలను గూర్చి బోధించగలరు. వారి కన్న వేల రెట్టింపు సంఖ్యలో మేము బోధించలేకున్నచో మేము తప్పక వారికి విధేయుల మవుతాము. (జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 498).

మరల వారిట్లు తెల్పిరి:

మా ప్రియ మిత్రుడు పండితుడు మౌల్వీ అబ్దుల్ కరీం గారు ప్రసంగించు సమయంలో ఖుర్ఆన్ షరీఫ్ విశ్లేషణలను, వివరణలను తెలియపరుస్తారో అందులో వెయ్యివ భాగం కూడ వీరి నోటి నుండి వెలువడవని నేను ప్రమాణం చేసి చెబుతున్నాను. (జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 498).

మరల వారిట్లనిరి:

మన జమాఅత్‌లో మరియు నా బైఅత్ చేసిన దైవదాసులలో ఒక గొప్ప వైభవం గల పండిత పురుషుడు గలడు. వారే మౌల్వీ హకీం హాఫిజ్ హాజి హరమైన్ నూరొద్దీన్ గారు. వారు ప్రపంచములో ఉన్నటు వంటి తఫ్సీర్‌లను తమ వద్ద జమా చేసుకున్నారు. అదే విధముగా వారి హృదయంలో కూడ వేలాది ఖుర్ఆన్ విజ్ఞతల సంపద గలదు. ఒకవేళ బైఅత్ తీసుకొనుటకు మీకే ప్రాముఖ్యతనివ్వాలని భావించినచో వారితో ఖుర్ఆన్‌లోని ఏదేని ఒక భాగములోని విజ్ఞతలు, వాస్తవాలను వారికి నేర్పించండి. ఇలాంటి వారు ఇతర దైవవాణులను పొందు వారిని విడిచి నా బైఅత్ చేసినందున వీరేమైన పిచ్చివారా!.
(జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 500).

మరల హుజూర్ (అ) ఇలా తెల్పిరి:

ఒకవేళ వీరు తమ దైవవాణి శక్తితో ముందుగా మౌల్వీ గారికి ఖుర్ఆన్ విజ్ఞానంను నేర్పించినచో ఆ తరువాత తమ అద్భుత శక్తితో నూరొద్దీన్ వంటి ఖుర్ఆన్ ప్రేమికుడి చేత బైఅత్ చేయించుకున్నచో ఆ తరువాత నేను , నా జమాఅత్ సభ్యులందరు మీకు విధేయులమై పోతాము. (జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 501).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం " ప్రకాశించు సంకేతము బాబూ ఇలాహి భక్ష్ అకౌంటెంట్ పించనుదారుడు లాహోర్ అసత్య మూసా మరణించెను" అనే శీర్షికతో జమాఅత్‌కు అతని వినాశనంను గూర్చి సమాచారంను అందిస్తూ ఇట్లు తెల్పిరి: "పాఠకులారా! మీకు తెలిసే ఉంటుంది. ఇలాహి భక్ష్ పేరు గల ఒక వ్యక్తి లాహోర్‌కు చెందిన అకౌంటెంట్. అతడు ఆ కాలంలో నేనే మసీహ్ మౌవూద్‌ననే విషయమును దైవవాణి ద్వారా తెలుసుకొని ప్రకటించిన తరువాత నాతో విభేదించి తనకు తాను మూసా అని ప్రకటించుకొనెను. ఆ విషయంను గూర్చి ఈ విధముగా గలదు. ఇలాహి భక్ష్ అనబడే వ్యక్తి నాతో చాలా కాలం నుండి నాతో అనుబంధాన్ని పెంచుకున్నాడు. పదే పదే ఖాదియాన్‌కు వచ్చి వెళ్ళేవాడు. ఆపై నన్ను ఒక సత్య దైవవాణి పొందువానిగా, దేవుని వైపు నుండి అవతరించబడిన వానిగా విశ్వసించేవాడు, సేవ చేసేవాడు. కొన్ని సందర్భాలలో ఇలా జరిగేది. అమృతసర్‌లో నేను ఫజర్ నమాజ్ చదువి, ముఖముపై దుప్పటి కప్పుకొని పడుకొనగా, ఒక వ్యక్తి వచ్చి నా కాళ్ళను పట్టేవాడు. నేను దుప్పటి జరిపి చూడగా అతడు ఇలాహి భక్ష్. ఈ విషయాన్ని ఇక్కడ ఇలా తెలుపడానికి గల కారణమేమనగా, అతడు స్వచ్ఛతలో చాలా ఎత్తుకు ఎదిగినాడు. ఎలాంటి సేవనైన అతడు చిన్నదిగా భావించేవాడు కాదు. ఎంతో విధేయతను ప్రదర్శిస్తూ ఒక సాధారణ సేవకుడిగా పనులు చేసేవాడు. సాధ్యమైనంత వరకు ఆర్థిక సేవలో కూడ వెనుకడు వేసేవాడు కాదు. అల్లాహ్ తాలా అనుగ్రహం ఉన్నంత వరకు అతడు తన సేవలను అదే విధముగా కొనసాగించాడు. అతడు తన స్వచ్ఛతలో ఇంకా ఉన్నత స్థాయికి ఎదుగునని నాకు చాలా నమ్మకం ఉండేది. నేను ఎప్పుడైనా ఖాదియాన్ నుండి ఏదేని పనిపై లుధియానా లేదా అంబాలా లేదా మరే చోటుకైన వెళ్ళినచో ఒకవేళ అతనికి సమయం, అవకాశం లభించినచో ఆయా ప్రాంతాలకు చేరుకునేవాడు. పైగా అతని మిత్రుడు మున్షి అబ్దుల్ హఖ్ అకౌంటెంట్ కూడ అతనితో వచ్చేవాడు. కాని అతనికి కొంత కాలం తరువాత దైవవాణి అవతరిస్తుందనే ఆలోచన కల్గింది. అదే ఒక విష భీజంగా మొలిచినది. విధి అతనిలో ఈ విషాన్ని విత్తినది. అలా లోలోననే అతని స్వచ్ఛతలో మార్పులు రావడం జరిగింది. ఆ తరువాత కాలంలో అల్లాహ్ తాలా నాతో ప్రజల బైఅత్ తీసుకొమ్మని ఆదేశించినప్పుడు సుమారు 40 లేదా అంతకు ఎక్కువ మంది బైఅత్ చేసిన తరువాత సాధరణాముగా

దైవాదేశం ప్రకారం నాతో అనుబంధము కల్గి ఉన్నవారందరిని బైఅత్ చేయమని సూచించగా, ఆ సూచనను వినగానే ఇలాహి భక్ష్ హృదయం ముక్కలు ముక్కలైనది. కొంత కాలం గడిచిన తరువాత అతడు తన మిత్రుడైన మున్షి అబ్దుల్ హఖ్‌తో కలసి అతని దైవవాణులను నాకు వినిపించుటకు ఖాదియాన్ వచ్చాడు. ఈ సారి వచ్చినప్పుడు అతనిలో కఠినత్వం అధికముగా ఉండెను. ఒక విధముగా చూసినచో అతడు ఇలాహి భక్ష్ గాకుండా మరొకరిగా కనిపించ సాగెను. అతడు ఎంతో మొరటుగా అతని దైవవాణులను వినిపించ సాగెను. అవన్నియు అతని జేబులో ఉన్నటువంటి ఒక చిన్న చిట్టిలో వ్రాసి యున్నవి. ఇతర దైవవాణులన్నింటిని వినిపించిన తరువాత నేను అతనిని నా బైఅత్ చేయమని కోరినట్లుగా, అతడు సమాధానముగా నేను నీ బైఅత్ చేయనని, నీవే నా బైఅత్ చేయమని అన్నట్లుగా అతనికి వచ్చిన ఒక స్వప్నంను కూడ అతడు వినిపించెను. ఈ స్వప్నం వలన అతడు తల నుండి పాదాల వరకు గర్వం, అహంతో నిండి యుండెను. పైగా తనకు బైఅత్ చేయవలసిన అవసరం లేదని, నేనే అతడి బైఅత్ చేయవలసిన ఒక గొప్ప మహాత్ముడినని భావించసాగెను. వాస్తవానికి ఇది షైతాన్ కపటం.అదే అతని మార్గభ్రష్టత్వానికి కారణమైనది. వాస్తవమేమనగా, ఎప్పుడైతే మానవునిలో గర్వం, పొగరు గోప్యముగా ఉంటాయో అప్పుడే ఆ పొగరు చెడు మనస్థత్వం వలన స్వప్నాలుగా వస్తుంటాయి. వాటిని ఒక మూర్ఖుడు దేవుని నుండి వచ్చు స్వప్నాలుగా భావించును. వాస్తవానికి ఆ పొగరుతత్వం, అతనిలో దాగిఉన్న చెడు ఆలోచనల వలన కల్గుతుంటాయి. దేవునితో వాటికి ఎలాంటి సంబంధము ఉండదు. కావున వందలాది మూర్ఖులు కేవలం ఈ దుష్ట మనస్థత్వం వలన నాశనమైపోతుంటారు. మొత్తానికి ఇలాహి భక్ష్ కూడ ఎంతో వ్యంగంగా, మొరటుగా అతని స్వప్నాలను నాకు వినిపించెను. అతని మూర్ఖత్వంపై నాకు విచారం కలిగేది. ఎందుకనగా అతడు వినిపించునట్టి స్వప్నాలన్ని కేవలం దుష్టమనస్థత్వం వలన వచ్చినవే. కాని నేను అతని మనస్సులో అహంను గమనించినందున, స్వార్థం, గర్వపు చిహ్నాలను గుర్తించినందున అతని మాటలలో దూషణలు ఉన్నందున అతనికి నచ్చజెప్పడం వ్యర్థమని భావించాను. ఇది ఎంతగానో చింతించవలసిన స్థానం. నిద్రనుండి తేరుకునే సమయంలో వారి నోటి ద్వారా ఉచ్ఛరించబడు పదాలన్నింటిని దేవుని వాక్యాలుగా అనేకులు భావిస్తుంటారు. అలా పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తి లా తఖ్ఫు మా అలైస లక బిహి ఇల్మున్ పరిధిలోకి తమతాము తెచ్చుకుంటారు. ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఏదేని వాక్యము నోటి నుండి వెలివడినప్పుడు అది అల్లాహ్ మరియు అతని ప్రవక్త బోధనలకు భిన్నముగా లేకున్నను, అట్టి వాక్యముతో దేవుని చర్య సాక్ష్యమివ్వనిచో అది దానిని మనం అతనిపై దైవవాణి అవతరణగా భావించలేము. ఎందుకనగా మానవుని శత్రువైన దూషించబడిన షైతాన్ మానవున్ని రకరకాల మార్గాల ద్వారా నాశనం చేయుటకు ప్రయత్నించును. కావున ఆ భ్రష్ట షైతాన్ తన వాక్యములను మానవుని మనస్సు ద్వారా ఉచ్చరింపజేసి అవి దేవుని వాక్యములనే నమ్మకాన్ని కల్గించు ఎత్తుగడులలో ఇదొక ఎత్తుగడ. చివరికి షైతాన్ ఎత్తుగడలకు చిత్తు అయినా మానవుడు నాశనమొందును.

కావున ఎవరిపైనైన ఇలాంటి వాక్యములు అవతరించబడినచో వాటిలో ఈ క్రింది మూడు చిహ్నాలు కనిపించనిచో దానిని దేవుని వాక్యములుగా భావించడం మానవున్ని వినాశనానికి గురి చేయును.

మొదటి చిహ్నము: ఆ వాక్యములు ఖుర్‌ఆన్ మజీద్ బోధనలకు వ్యతిరేకముగా, అభ్యంతకరముగా ఉండకూడదు. కాని ఈ చిహ్నము క్రింద పేర్కొనబడుచున్న మూడవ చిహ్నముతో పోలి ఉండనిచో అప్పుడు కూడ అసత్యమైనవిగా భావించవచ్చును. ఒకవేళ ఆ మూడవ చిహ్నము అనుకూలాముగా లేనిచో ఈ చిహ్నము ద్వారా ఏమియును నిరూపించలేము.

రెండవది: ఆ వాక్యములు సంస్కరించబడిన మనస్సు గల వ్యక్తిపై అవతరించవలెను. పైగా ఆ వ్యక్తి అన్ని రకాల మనో ఉద్వేగముల నుండి పూర్తిగా దూరమున్న వ్యక్తి కావలెను. అదే విధముగా అతని మనస్సు దేవుని సాన్నిహిత్యమునకు సమీపంలో షైతాన్ నుండి దూరముగా ఉండునట్లుగా మరణించవలెను. ఎందుకనగా ఒక వ్యక్తి ఎవరికి సమీపంగా ఉండునో అతని పిలుపునే వినగలడు. కావున షైతాన్‌కు దగ్గర ఉన్నటు వంటి వ్యక్తి షైతాన్ పిలుపును వినగలడు, దేవునికి దగ్గరగా ఉన్నటు వంటి వ్యక్తి దేవుని పిలుపును వినగలడు. మానవుని ఆత్మశుద్ధి అన్నింటికన్న ముఖ్యము. దీని ద్వారనే అన్ని చెడులు దూరమైపోతాయి. ఇతర పదాలలో దీనినే ఒక మరణంగా పేర్కొనవచ్చును. ఇది అన్ని అంతర్గత మలినాలను బూడిద చేస్తుంది. మానవుడు తన కోరికలన్నింటిని చంపుకున్నప్పుడు దైవదర్శన భాగ్యము లభించును. అప్పుడు దేవుడు, ఉద్రేకపరుచు మనోభావాలన్నింటిని చంపుకొని మరణ స్థాయికి చేరిన తన దాసునికి దివ్యజ్ఞానం, అభిమానంలతో కూడిన ఒక నూతన జీవితాన్ని మరల ప్రసాదిస్తాడు. మరల తన అత్యున్నత చిహ్నాల ద్వారా ఆధ్యాత్మిక అద్భుతాలను తిలకింపజేస్తాడు. ఆపై దేవుని ఉనికి పట్ల అచంచల అభిమానంను అతని హృదయంలో నింపుతాడు. ఈ స్థితిని ప్రపంచీకులు అర్థం చేసుకోలేరు. ఈ స్థితిని ఒక నూతన జీవితంగా భావించడం జరుగుతుంది. దీని తరువాత అతనికి మరణం ఉండదు.

కావున ఈ నూతన జీవితం సంపూర్ణ దివ్యజ్ఞానం, సంపూర్ణ అభిమానం వలన లభిస్తుంది. సంపూర్ణ దివ్యజ్ఞానం దేవుని అత్యున్నత చిహ్నాల ద్వారా లభిస్తుంది. మానవుడు ఆ స్థాయికి చేరుకున్నప్పుడు అతనికి దేవుని స్వచ్ఛమైన సంభాషణలు, సంబోధనల భాగ్యము లభిస్తుంది. కాని ఈ చిహ్నములు కూడ మూడవ చిహ్నము తోడులేకుండ పరిపూర్ణము కాలేదు. ఎందుకనగా సంపూర్ణ పరిశుద్ధత ఒక నిగూడ రహస్యము. అందుకే ప్రతి తిరుగుబోతు ఇలాంటి వాగ్దానాలు చేస్తుంటాడు.

మూడవ చిహ్నము: స్వచ్ఛమైన దైవవాణి చిహ్నమేమనగా, ఏ వాక్యములను అతడు దేవుని వాక్యములని సూచించునో దేవుని నిరంతర క్రియలు అట్టి వాక్యములకు సాక్ష్యముగా నిలువవలెను. అనగా అతనికి ఆ స్థాయిలో సహకరిస్తున్నట్లుగా సంకేతాములను బహిర్గతం చేయవలెను. అన్ని సంకేతములను చూసిన తరువాత అవి దేవుని వాక్యములు కావని మానవ వివేకం తిరస్కరించ కూడదు. వాస్తవానికి ఈ చిహ్నము అన్ని చిహ్నముల కంటే గొప్పది. ఎందుకనగా ఒక వాక్యము ఒకరి నోటి ఉండి వెలువడినను లేదా మరొకరు శాప సంకల్పముతో వినిపించినను అది దాని భావరీత్య పవిత్ర ఖుర్‌ఆన్‌కు భిన్నముగా లేకుండా అనుకూలముగా ఉన్నప్పటికి అది ఒక మోసగాడి మోసమై ఉండవచ్చును. ఎందుకనగా ఒక వివేకం గల ముసల్మానుడు మోసగాడిగా వ్యవహరించినచో అతడు తను ప్రవేశపెట్టు వాక్యములు గాని, శాపములు గాని ఖుర్‌ఆన్ బోధనలకు విరుద్ధముగా ఉండ కూడదని జాగ్రత పడవచ్చును. అలా చేసినచో నిరభ్యంతరముగా అతడు అరోపణలు ఎదుర్కొనవచ్చును. పైగా సాధ్యమవునట్టి మరొక విషయమేమనగా, బహుశ అతడు మనస్సుకు లోబడి వాక్యములు వినిపిస్తూ ఉండవచ్చును. అనగా మనస్సుయే ఒక వాక్యమును నోటిపై ఉచ్చరింప జేయవచ్చును. ఉదా॥ అనేక మంది విద్యార్థులు ఉదయం వేళ పుస్తకాలలో చదివిన విషయాలను రాత్రివేళ నిద్రలో మాట్లాడు

తుంటారు. మొత్తానికి ఏ వాక్యానైన దైవవాణిగా పేర్కొన్నప్పుడు అది ఖుర్ఆన్ బోధనలకు అనుకూలముగా ఉన్నంత మాత్రమున అది దైవవాణి అని ఖచ్చితముగా చెప్పలేము. ఒక వాక్యము తన భావరీత్య దేవుని వాక్యముకు భిన్నముగా లేకున్నను ఒక మోసగాడు దానిని కల్పించాడని ఎందుకు అనుకోకూడదు. ఎందుకనగా ఖుర్ఆన్ బోధనలకు అనుకూలముగా ఒక వాక్యమును ఒక మోసగాడు ఎంతో సులువుగా కల్పించగలడు. అంతేగాకా అది దేవుని వాక్యమని, తనపై అవతరించినదని కూడ ప్రచారం చేసుకోవచ్చును. లేదా అది మనస్సు కోరికల నుండి వచ్చి ఉండవచ్చును. లేదా షైతాన్ వాక్యమై ఉండవచ్చును.

అదే విధముగా రెండవ నిబంధన: దైవవాణి అవతరిస్తుందని వాగ్దానము చేయువారు ఆత్మశుద్ధి కల్గియుండటవే సంతృప్తినివ్వజాలదు. ఇదొక గోప్యమైన అంశం. పైగా ఎందరో మలినస్వభావం గలవారు మా మనస్సు ఎంతో పవిత్రమైనదని, మేము దేవుని పట్ల నిజమైన ప్రేమాభి మానాలను కల్గి యున్నామని వాగ్దానము చేయవచ్చును. కావున వారిలో సత్యులెవరు, అసత్యులెవరు అని తెలుసుకోవడం కూడ సాధారణమైన అంశం కాజాలదు. ఈ కారణం చేతనే ఎందరో దుష్టమనస్థత్వం గలవారు, పరిశుద్ధ ఆత్మగలవారిపై ఎన్నో రకాల అబంధాలు వేస్తుంటారు. నేడు కూడ కొందరు ఫాద్రీలు మన ప్రియతమ నాయకుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై నిందారోపణలు చేస్తున్నారు. పైగా నవూజు బిల్లాహ్ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మనోవాంచలను తీర్చుకునే వారని కూడ ప్రచారం చేస్తున్నారు. ఈ విషయం మనకు వారి వేలాది సంచికలు, వార్తాపత్రికలు, పుస్తకాల ద్వారా ఇలాంటి నిందారోపణలు మనకు తెలుస్తూనే ఉన్నాయి. ఈ విధముగానే యూదులు హజ్రత్ ఈసా అలైహిస్సలాంపై రకరకాల నిందారోపణలు చేశారు. కొన్ని రోజుల క్రితమే నేను ఒక యూదుల పుస్తకములో చదివాను. వాటిలో కేవలం అపవిత్ర పదజాలమే కాకుండా నవూజ్ బిల్లాహ్ హజ్రత్ ఈసా అలైహిస్సలాం జననం అక్రమమని కూడ వ్రాసిఉంది. అంతేగాకా వారి నడవడికపై కూడ ఎంతో ధారుణమైన ఆరోపణలు చేశారు. వారికి సేవ చేయుటకువారి సన్నిదిలో ఉన్నటు వంటి మహిళలను కూడ వారు చెడుగా చిత్రీకరించారు. దుష్టస్వభావం గల శత్రువులు అంతటి పవిత్ర, పరిశుద్ధ మనస్సు గల వారిపై కూడ వ్యామోహపరులని, పవిత్రత నుండి దూరముగా ఉన్నవారని నిందలు వేసినచో , పరిశుద్ధ ఆత్మ స్థాయిని శత్రువులపై బహిర్గతం చేయడం ఎంతటి కష్టతరమైన విషయమో ప్రతి ఒక్క సాధారణ మానవుడు అర్థం చేసుకోగలడు. ఈ కారణం చేతనే ఆర్యసమజానికి చెందిన వారు ప్రవక్తలందరిని కేవలం మోసగాళ్ళని, వ్యామోహపరులని, వారి కాలంను మోసగాళ్ళ కాలమని ప్రకటించారు.

కాని ఈ మూడవ నిబంధన అనగా దైవవాణి, సువార్తవాణులతో కూడిన వాక్కులతో పాటు దేవుని నిదర్శనాలు కూడ సాక్ష్యముగా నిలుస్తాయి. ఇది ఎంతో పరిపూర్ణ నిబంధన. ఎవరు కూడ ఈ నిబంధనను రద్దు చేయలేరు. దేవుని సత్య ప్రవక్తలు, అసత్యవాదులపై విజయము సాధించునట్టి నిదర్శనము ఇదియే. ఎందుకనగా నాపై దైవవాణి అవతరిస్తుందని వాగ్దానము చేసిన వ్యక్తికి వందల సంకేతాలు బహిర్గతం కావలెను, వేల రకాల దైవ సహాయ సహకారములు తోడుగా ఉంటాయి. అతని శత్రువులపై దేవుని స్పష్టమైన దాడులు జరుగుచున్నప్పుడు, అలాంటి వ్యక్తి అసత్యుడని నిర్ధారించడం ఎవరికి సాధ్యమగును?. కాని విచారకరమైన విషయమేమనగా, కాని అనేకులు ఇలాంటి సమస్యలలో చిక్కుకుంటారు. ఏదేని మనోవాంచన లేదా షైతాన్ ఆలోచలను వారిలో కల్గుతాయి. వాటినే వీరు దేవుని వాక్కులుగా భావిస్తుంటారు. అంతేగాని దైవ నిదర్శనాలను పట్టించుకోరు.

ఇక్కడ సాధ్యమగు మరొక విషయమేమనగా, కొందరికి కొన్ని సందర్భాలలో కొన్ని సత్య స్వప్నాలు వస్తుంటాయి లేదా వారిపై దైవవాణి కూడ అవతరిస్తుంటుంది. కాని అంతమాత్రమున వారు అవతారులని అనబడరు. లేదా వారు మనోవాంచల అంధాకరము నుండి పవిత్రులైనారని భావించలేము. పైగా ఈ స్థాయి సత్య స్వప్నాలు, దైవవాణుల పరంపర ప్రపంచములో కొనసాగుతూనే ఉంది. ఇది అంత పెద్ద విషయమేమి కాదు. ఒక వివేక వంతుడు మహాత్ములైన అతని సందేశహరులను శంకించకూడదనే భావనతోనే అల్లాహ్ తాలా అప్పుడప్పుడు సత్యస్వప్నాలు, దైవవాణుల పరంపరను మానవ స్వభావంలో కల్పించాడు. పైగా దైవవాణి, సువార్తవాణుల పరంపర మానవ స్వభావపు బీజంలోనే ఉందని అర్థం చేసుకోగలడు. అలాంటప్పుడు అట్టి స్వభావపు పరిపూర్ణ స్థాయిని తిరస్కరించడం మూర్ఖత్వమనబడును.

కాని దేవుని దృష్టిలో దైవ సంబోధికులు, దైవ సంభాషకులు అని పిలువ బడువారు, సంబోధన మరియు సంభాషణల భాగ్యమును కల్గియున్న వారు మరియు దైవప్రాణులకు దైవ సందేశం అందించుటకు అవతరించు వారు పక్షమున దేవుని సంకేతాలు వర్షం వలే వర్షిస్తుంటాయి. ప్రపంచం వాటిని ఎదుర్కొనలేదు. పైగా దైవ నిదర్శనాలు వారు ప్రవేశపెట్టునట్టి వాక్యములు దైవ వాక్యములేనని అసంఖ్యాకముగా సాక్ష్యమునిస్తుంటాయి. ఒకవేళ దైవవాణి అవతరిస్తుందని వాగ్దానం చేయువారు, ఇలాంటి నిబంధనలను దృష్టి యందుంచుకున్నచో అనేక రకాల విపత్తుల నుండి రక్షించబడుదురు.

ఈ విధముగానే ఒకవేళ ఇలాహి భక్ష్ ఈ విషయంలో కొద్దిగా


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### “అల్లాహ్ ప్రమాణము”

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
HYDARABAD, TELANGANA.
Mobile:98663 58609,75693 58609.
email: javidashu123@gmail.com

ఆలోచించినను అతని పక్షములో దేవుని నిదర్శనాలు ఏ స్థాయి మేరకు బహిర్గత మయ్యాయి అని చూచుకున్నచో,ఏ స్థాయి మేరకు అతనికి దైవ సహాయ సహకారములు అందినవి, సాధారణ ప్రజానికానికి కన్న తనకు ఉన్నటు వంటి ప్రత్యేకత ఏమిటి? అని ఆలోచించినచో ఈ సమస్యలో చిక్కుకునే వాడే కాదు. కాని ఇప్పుడు ఎంతో విచారించవలసిన పరిస్థితి. అతడు తన మరణం తరువాత అబద్దాలు, అవాస్తవాలతో కూడిన ఒక భాండాగారమును వదిలి వెళ్ళినాడు. పైగా అతడు అతని జీవితంలోనే నేను ప్లేగ్ వ్యాధికి గురై మృతిచెందుతానని, నా జమాఅత్ సభ్యులందరు చెల్లాచెదరవుతారని నా గురించి దైవవాణిని కూడ వినిపించాడు. కాని చివరికి అతడే ప్లేగ్ వ్యాధితో మృతి చెందెను. నా వినాశనాన్ని చూడనిదే తాను మరణించనని అతడు వాగ్దానం కూడ చేశాడు. కాని అతని అసత్య సువార్తవాణి ప్రకటించిన తరువాత కొన్ని లక్షల మంది నా జమాఅత్‌లో చేరడాన్ని అతడు స్వయముగా తన కన్నులతో చూశాడు. అతడు ఇలాంటి అసత్య సువార్తవాణులను ప్రకటించు నప్పుడు నా జమాఅత్ సభ్యుల సంఖ్య కేవలం 40 మందికి పైగా కూడ లేకుండెను. కాని నేడు నా జమాఅత్ సభ్యుల సంఖ్య నాలుగు లక్షలకు చేరుకుంది. కావున అతడు అన్ని విధాలుగా నిరాశ నిస్పృహలకు గురై తన పరాజయమును, నా విజయమును చూసిన తరువాత గాని మరణించలేదు. అంతేగాకా అతడు నాపై మోపిన వ్యాజ్యాలన్నింటిలో నేను శిక్షించబడి నరక యాతన అనుభవించెదనని తన అసత్య దైవవాణుల ద్వారా భావించెను. ఇలాంటి సువార్తవాణులలే అతనికి అందించబడేవి. వీటినే అతడు తన మిత్రులలో ప్రచారం చేసేవాడు. కాని అల్లాహ్ తాలా అన్ని వాజ్యాలలో ఎంతో గౌరముగా నన్ను నిర్ధోషిగానే ప్రకటించాడు. అలా అతడు అసూయతోనే మృతి చెందాడు. అతనికి ప్లేగు వ్యాధి సోకినప్పుడు, మరణంను అతడు తన కన్నుల ముందు చూసుకున్నప్పుడు, అతడు తన సువార్తవాణులన్ని షైతాన్ పదాలుగా అర్థం చేసుకున్నాడని, ఆ సమయంలో అతనికి తన తప్పిదము గుర్తుకొచ్చిందని భావిస్తున్నాను. అతడు అన్ని సార్లు మోసపోయి, నాకు సోకుతుందని ప్రచారం చేసిన ప్లేగువ్యాధి అతనికి సోకినప్పుడు, తన చివరి క్షణాలలో నా విజయాలన్నింటిని గుర్తుచేసుకొని కూడ అతడు మొదటి స్థితిలోనే స్థిరముగా ఉన్నాడని భావించడం అవివేకం, అజ్ఞానం అనబడు తుంది. పైగా అతనికి తాను ముసా (అ)అని చేసిన వాగ్దానం గుర్తుకొచ్చినప్పుడు , అంతకు మించి తన పుస్తకము పేరు అసాయే మూసా అని నామకరణం చేసినానని గుర్తుకొచ్చినప్పుడు, ఆపై ఈ అసా మసీహ్ మౌవూద్ అని వాగ్దానం చేసిన వ్యక్తిని నాశనం చేయునని పేర్కొనట్లు గుర్తుకువచ్చినప్పుడు, ఆపై మరల అతనికి తాను అసాయే మూసాలో అను పుస్తకములో మసీహ్ మౌవూద్‌నని వాగ్దానం చేసిన వ్యక్తిని గూర్చి అతడు నా జీవితంలోనే ప్లేగ్ వ్యాధితో మృతి చెందునని భవిష్యవాణి చేసినట్లు గుర్తుకువచ్చినప్పుడు, మరల ఆ పుస్తకంలోనే నేను నా శత్రువును నాశనం చేయనిదే మరణించనని పేర్కొన్న విషయం గుర్తుకువచ్చినప్పుడు చివరికి అందుకు భిన్నముగా స్వయంగా ఇలాహీ భక్షియే ప్లేగ్ వ్యాధికి గురైనప్పుడు అతనికి ఎంతటి సిగ్గు చేటు కల్గిందో ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవచ్చును. ఇంతటి అవమానం, అప్రతిష్ట జరిగిన తరువాత, అతని సువార్తవాణులన్ని అసత్యమని తెలిసిన తరువాత కూడ అతడు తానకు తాను ముసా (అ)గానే భావించుకున్నారని ఎవరు నమ్మగలరు?. కాదు, కాదు, అలా ఎన్నడు కాదు. ప్లేగ్ వ్యాధి అతని ఆలోచనలన్నింటిని ముక్కలు ముక్కలు చేసింది. ఆపై అతడు తప్పుచేస్తున్నాడని హెచ్చరించడం జరిగింది. కావున ఈ సంఘటనకు చాలా రోజుల ముందు "అతడు తన చెడు ఆలోచనలపై స్థిరముగా ఉండడు, చివరికి తన ఆలోచనలను మార్చుకొనును " అని అల్లాహ్ తాలా నాకు తెల్పినాడు. కావున నిస్సందేహముగా అతడు తన అసందర్భ, అప్రస్తుత మరణంను కళ్ళముందు చూసినప్పుడు, ఈ అప్రస్తుత మృతి నేను చేసిన వాగ్దానాలకు భిన్నమైనదని తప్పకుండా గ్రహించి ఉండవచ్చును. అతని సువార్తవాణులన్ని షైతాన్ వాక్యలు అనే నమ్మకాన్ని నిస్సందేహముగా ఆ దృశ్యాలు కల్గించి ఉండ వచ్చును. అప్పుడు ఏమి చేయలేని స్థితిలో ఎంతో విచారముగా తాను తప్పు చేసానని తెలుసుకొని ఉండవచ్చును. అలా అర్థం చేసుకోవడం కూడ అతనికి అనివార్యమని మేము తరువాత నిరూపించెదము. ఎందుకనగా ఆ మరణ దృశ్యాలను ఒక్కసారిగా ఒక అసందర్భ సమయంలో గోడ కూలినట్లుగా కూలడంను చూసేసరికి అతనికి అతని సువార్తవాణులన్ని అసత్యములని అర్థమై పోవచ్చును. నేను ఆ ప్లేగ్ వ్యాధి నుండి రక్షించబడుతానని అతడు ఊహించలేక పోయాడు. ఎందుకనగా ఎప్రిల్ 7, 1907న అతడు మరణించుటకు ముందు ప్లేగ్ వ్యాధి లాహెూర్‌లో ఎంతో వేగంగా వ్యాపింప సాగింది. కొన్ని కొన్ని రోజులలో 200లకు పైబడి ప్రజలు మరణించేవారు. అతని బంధువుకూడ అతని కంటే ఒక్క రోజు ముందుగా ప్లేగ్ వ్యాధితోనే మరణించాడు. అతని జనాజకు వెళ్ళియే ఇతడు కూడ ప్లేగ్ వ్యాధి బారిన పడ్డాడు. కావున ఇలాంటి అంటువ్యాధి నుండి నేను ప్రాణాలతో బయట పడుతానని ఎవరు భావించగలరు?. వేలాది మంది ప్లేగ్ వ్యాధి బారిన పడడంతోనే తమ వారసుల పేరుమీద వీలునామ వ్రాయించేవారు. మొత్తానికి అతడు ప్లేగ్ వ్యాధికి గురి అవడంతోనే అతని మూసా పరంపరం నీటిలో కొట్టుకపోయింది. కావున అతడు మరణించు వేలాది మందిని గుర్తు చేసుకుంటూ ప్రత్యేకించి యాకూగ్ మరణంను గుర్తుచేసుకొని తాను కూడ తప్పకుండా మరణించెదనని అర్థం చేసుకొని ఉండవచ్చును. ఇలాంటి పరిస్థితులలో తానే ముసా (అ) అనే ఆలోచనలపై ఎలా స్థిరముగా ఉండ గలడు. మొత్తానికి అతడు తన చెడు సిద్ధాంతాలను తన వెంట తీసుకపోలేక పోయాడు. ఇది దేవుని దయానుగ్రహం. పైగా అల్లాహ్ తలా అతన్ని అతని సిద్దాంతము నుండి మరల్చెను. ఆపై అతనిని వ ఇన్ మిన్ అహ్‌లిల్ కితాబి ఇల్లా లయూమినన్న బిహి ఖబ్‌ల మౌతిహి లో పేర్కొన్న వారి పరిదిలోకి చేర్చెను.

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD**

**Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**